ప్రజాశక్తి
శుక్రవారం 11 ఆగస్టు 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

రాజుపాలెం మండలంలో పైర్లు లేక ఖాళీగా ఉన్న పొలాలు

లోకేష్‌తోపాటు పాదయాత్రలో పాల్గొన్న కొమ్మాలపాటి శ్రీధర్, పట్టాభి తదితరులు.. ఇసుక లారీలతో సెల్ఫీ దిగుతున్న లోకేష్

జాడలేని వాన!

- మళ్లీ పెరిగిన వేడిగాలులు
- ఉక్కపోతతో అల్లాడుతున్న జనం
- పల్నాడులో పుంజుకోని సేద్యం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో రెండు వారాలుగా వర్షం కురవడంలేదు. గత నెలలో 8 రోజుల పాటు డెల్టాలో అధిక వర్షాలు కురిసినా పల్నాడులో అంతంతమాత్రంగానే వర్షాలు కురిశాయి. 14 రోజులుగా వర్షాలు లేకపోగా వేడిగాలులు మళ్లీ పెరిగాయి. దీంతో రైతులు అయోమయంలో పడ్డారు. పల్నాడులో అనావృష్టి పరిస్థితులతో ఈ ఏడాది ఖరీఫ్ సాగు ముందుకు సాగడం లేదు. సీజన్ ప్రారంభమై 70 రోజులవుతున్నా పల్నాడు జిల్లాలో 25 శాతం, గుంటూరు జిల్లాలో 45 శాతం విస్తీర్ణంలోనే పంటలేశారు. అయితే అవి నిలదొక్కుకుంటాయా? లేదా ఎండిపోయి ఎందుకూ పనికిరాకుండా పోతాయా? అని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని గ్రామాల్లో అడపాదడపా జల్లులుపడుతున్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పులు, ఎలినోవా ప్రభావంతో రుతుపవనాలు మళ్లీ మందగించాయని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు. వర్షాలు లేక వేడిగాలులు పెరిగి ఎండాకాలాన్ని తలపిస్తున్న వాతావరణంలో ప్రజలు అల్లాడుతున్నారు. 10 రోజులుగా ఉక్కపోత బాగా పెరిగింది. రాత్రి 10 గంటల వరకు చల్లదనం ఉండటంలేదు.

మరో వైపు పల్నాడు జిల్లాలో మొత్తం 5.12 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంటలుసాగు అవుతాయని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 1.24 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారు. మరో 3 వేల ఎకరాల్లో ఇతర పంటలు సాగు అయ్యాయి. గతేడాది ఆగస్టు 9నాటికి 2.60 లక్షల ఎకరాల్లో సాగు జరగా ఈ ఏడాది 1.27 లక్షల ఎకరాల్లోనేసాగు చేశారని అధికారులు తెలిపారు. పల్నాడులో వరి నారుమళ్లు వేయడానికి రైతులు సాహసం చేయడం లేదు. సాగర్ ఆయకట్టు పరిధిలో ఇంత వరకు వరిసాగుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. లక్షా 10 వేల ఎకరాల్లో వరిసాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు బోర్ల కింద కేవలం 200 ఎకరాల్లోనే వరి నాట్లు వేశారు. సాగర్ కాల్వలకు నీరు ఎప్పుడు ఇస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. గత నెలలో తాగునీటి అవసరాల పేరుతో వారం పాటు 4 టీఎంసీల లనీటిని సాగర్ కాల్వలకు విడుదల చేశారు. కొన్ని ప్రాంతాల్లో చెరువులకు నీటిని అందించారు. 2లో

క్రోసూరుకు లోకేష్ పాదయాత్ర

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి/బెల్లంకొండ

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం పల్నాడు జిల్లా బెల్లంకొండ, క్రోసూరు మండలాల్లోని పలు గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. మాచయపాలెం, చంద్రాజుపాలెం, కందిపాడు, దొడ్లేరు, క్రోసూరు వరకు ప్రజలను కలుస్తూ వారి నుంచి వినతులు స్వీకరిస్తూ వారి సమస్యలు వింటూ ముందుకు సాగారు. ఆయా గ్రామాల ప్రజలు తాగు, సాగు నీటి సమస్యలను ప్రస్తావించారు. మాచాయపాలెం క్యాంప్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని పలకరించి ఫొటోలు దిగారు. మాచాయపాలెం క్యాంప్ సైట్ వద్ద సెల్ఫీ విత్ నారా లోకేష్ కార్యక్రమంలో 1500 మందితో ఫొటోలు దిగారు. చంద్రాజుపాలెం గ్రామస్తులు లోకేష్‌ను కలిసి సాగర్ కాల్వ ద్వారా తాగు, సాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. పులిచింతల ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌ను ఎమ్మాజీగూడెం నుండి ఎత్తిపోతల ద్వారా

ఇసుక లారీతో సెల్ఫీ

సాగర్ కెనాల్‌కు మళ్లిస్తే పల్నాడులో వంద గ్రామాలకు నీటి ఇబ్బందులు తప్పుతాయన్నారు. అటవీ భూములు సాగు చేసుకుంటున్న ఎస్టీలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. గ్రామంలోని చెరువులు, కుంటలను అభివద్ధి చేసి నీటిని నింపాలని, 50 ఏళ్లగా సాగుచేసుకుంటున్న చెరువు పోరంబోకు భూములపై తమకు హక్కులు కల్పించాలని విన్నవించారు. అటవీ భూముల్లోని కొంత భాగాన్ని పశువులు, గొర్రెలు మేపుకునేందుకు కేటాయించాలన్నారు. కందిపాడు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కందిపాడు వెంకటేశ్వరస్వామి దేవాలయానికి రోడ్డు నిర్మించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలన్నారు.

మధ్యాహ్నం దొడ్లేరు శివారు క్యాంప్ సైట్ వద్ద వైసిపి బాధితులతో ముఖాముఖిగా లోకేష్ 2లో

రేపు కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో ధర్నా

25న గుంటూరుకు బివి రాఘవులు రాక

2 పే

విచారణాధికారిని నిలదీస్తున్న బాధిత డ్వాక్రా మహిళలు

రూ.2 కోట్ల స్వాహాపై మరోసారి విచారణ

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ జిడిసిసి బ్యాంకులో గతేడాది రుణ మంజూరులో జరిగిన అవకతవకలపై పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ ఆదేశాల మేరకు గురువారం డివిజన్ కోపరేటివ్ సొసైటీ అధికారి జెపిడి తాండన్ విచారణ చేపట్టారు. బొల్లాపల్లి మండలం సరికొండపాలెం డ్వాక్రా సంఘాలకు వినుకొండ జీడీసీసీలో ఖాతా లేకుండా వారికి తెలియకుండానే ఒక్కొక్క సంఘానికి రూ.10 లక్షలు రుణమిచ్చినట్లు చూపి 12 గ్రూపులకు, సరికొండపాలెం తండాలో మరో 13 డ్వాక్రా గ్రూపులకు ఒక్కొక్క సంఘానికి రూ.3 నుండి రూ.5 లక్షల వరకు డ్వాక్రా సంఘాల పేరుతో సంతకాలు ఫోర్జరీ చేసి సెల్ఫ్ 2లో

ఎండు దశలో మెట్టపైర్లు

కుడి కాల్వ ఆయకట్టుకు సత్వరమే నీరివ్వాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నాగార్జున సాగర్ కుడికాల్వ ఆయకట్టుకు సాగునీటిని వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మెట్ట పంటలు సాగు చేసి దాదాపు రెండు నెల్లు కావస్తోందని, ప్రాథమిక దశలో ఉన్న పైర్లు నీటి కొరతను ఎదుర్కొంటున్న తరుణంలో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని చెప్పారు. రూ.వేలు ఖర్చు చేసి వేసిన పైర్లు కళ్లెదుటే ఎండిపోయే దశకు చేరుతుంటే మనోవేదనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జులై 15 నాటికి సాగునీరు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం, ఆగస్టు నెల సగం రోజులు గడుస్తున్నా నీటి విడుదల ఊసే లేదని విమర్శించారు. మిర్చి మొక్కలు నాటుతున్న రైతులు నీటిని ట్యాంకర్ల ద్వారా తెచ్చుకుంటున్నారని, ఇందుకుగాను అదనంగా రూ.వేలు ఖర్చవుతోందని తెలిపారు. గతంలో సాగర్ ప్రాజెక్టులో డెడ్ స్టోరేజీ లెవెల్‌లో నీరున్నా పంటలను కాపాడే నిమిత్తం విడుదల చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా స్పందించి నీటిని విడుదల చేయకుంటే రైతుల పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని అన్నారు.

గుంటూరులో విద్యార్థినులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న కమిషనర్ నివాస్, గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

ఎదుగుదలకు నులిపురుగులు ఆటంకం

వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నివాస్

ప్రజాశక్తి-గుంటూరు

పిల్లలలో రక్తహీనతకు ప్రధాన కారణమవుతున్న నులిపురుగులు పూర్తి స్థాయిలో నిర్మూలనకు ఒకే రోజు పిల్లందరితో ఆల్బెండజోల్ మాత్రలు మింగించటం అతి ముఖ్యమైన కార్యక్రమని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్ అన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పిల్లలతో ఆల్బెండజోల్ మాత్రలు మింగించే కార్యక్రమం గురువారం సంగడిగుంటలోని సాదు చలమయ్య పాఠశాలలో రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 2లో

విశాఖలో పర్యటించే అర్హత పవన్‌కు లేదు

వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెంకటరెడ్డి

ప్రజాశక్తి-తెనాలి

వారాహియాత్రను విశాఖలో చేపడుతున్న పవన్‌కు ఆ ప్రాంతంలో పర్యటించే అర్హత లేదని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కారుమూరి వెంకట రెడ్డి అన్నారు. విశాఖపట్నంలో వారాహి యాత్ర చేపడుతున్న సందర్భంగా పవన్‌పై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలనా వికేంద్రీకరణలో భాగంగా విశాఖ పరిపాలనా రాజధానిగా ప్రకటిస్తే పవన్ కల్యాణ్ దానిని తీవ్రంగా వ్యతిరేకించారని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని అక్కడ పర్యటిస్తారని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై జనసేన భాగస్వామిగా ఉన్న బిజెపిని ఎందుకు నిలదీయలేదన్నారు. కమిషన్ల కోసం పోలవరాన్ని నాశనం చేసిన చంద్రబాబును ఎందుకు ప్రశ్నించ లేదన్నారు. ప్రత్యేక హదాను పక్కనబెట్టి ప్రత్యేక ప్యాకేజికి తలొగ్గిన చంద్రబాబను ఎందుకు నిలదీయలేదన్నారు. పుంగనూరులో చంద్రబాబు పర్యటన సందర్భంగా రౌడీ మూకల దాడిలో కానిస్టేబుల్ కంటి చూపు కోల్పేతే ఎందుకు స్పందించలేదన్నారు. పేదలకు రాజధాని ప్రాంతంలో ఇళ్ళ పట్టాలిస్తే సహించలేక కోర్టుల ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేసిన చంద్రబాబును ప్రశ్నించటం చేతకాలేదా అంటూ ధ్వజమెత్తారు. టిడిపి, బిజెపిని ప్రశ్నించలేని పవన్, రాష్ట్రాన్ని సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సిఎం జగన్‌ను అభినందించటం కూడా చేతకాలేదని ఎద్దేవా చేశారు. పవన్ యాత్రలో చిత్తశుద్ధి ఉంటే ఈప్రశ్నలకు సమాదానం చెప్పి విశాఖలో యాత్రకు వెళ్ళాలన్నారు.

పేదలకు భోజనం పెడుతుంటే తాళాలెందుకు?

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేటలో పేదోడికి పట్టెడన్నం పెట్టకుండా ఆంక్షలేమిటని మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో అన్న క్యాంటీన్ భవనానికి తాళాలు వేయడంపై ఆగ్రహానికి గురైన ఆయన తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా అన్నం పెడుతుంటే రహదారిపై భోజనాలు చేయడానికి ఇబ్బందిగా ఉందని చెప్పారు. ఈ క్రమంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నిరుపయోగంగా ఉండటంతో దాన్ని శుభ్రం చేయించి అక్కడ భోజనాలు అందిస్తున్నామని చెప్పారు. దీనికి మున్సిపల్ అధికారులు ఉన్నపళంగా తాళాలు వేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. అధికారులపై మంత్రి రజిని ఒత్తిడి తేవడం వల్లే ఇలా జరిగిందన్నారు. భవనానికి తాళాలు వేయడంతో ఆరుబయటే భోజనాలు సరఫరా చేస్తున్నామని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా దీన్ని కొనసాగిస్తామని చెప్పారు.

లోకేశ్ పాదయాత్రకు క్రోసూరు సన్నద్ధం

యువగళం యాత్రకు స్వాగతం

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరులో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సర్వం సిద్ధమైంది. క్రోసూరుకు లోకేష్ శుక్రవారం రానున్నారు. నాలుగు రోజులపాటు నియోజకవర్గంలో పర్యటిస్తారు. లోకేష్‌కు స్వాగతం పలకడానిని టిడిపి మండల శ్రేణులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నాయి. క్రోసూరులోని నాలుగు రోడ్ల సెంటర్ వద్ద నుండి పాదయాత్ర జరిగే మార్గంలో భారీగా ఫ్లెక్సీలను, కట్ అవుట్‌లను ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను నాయకులు గురువారం పరిశీలించారు. పాదయాత్ర సందర్భంగా క్రోసూరులో బహిరంగ సభనూ నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ తెలిపారు. వైసిపి పాలనలో బాధపడ్డ పలువురితో లోకేశ్ ముఖాముఖీగా మాట్లాడతారని, బహిరంగ సభ అనంతరం అందుకూరు మీదుగా పెదకూరపాడు మండలం గారపాడు వరకు పాదయాత్ర నిర్వహించి రాత్రికి అక్కడే బస చేస్తారని తెలిపారు. క్రోసూరులో జరిగే బహిరంగసభకు సుమారు 40 వేల మందికి పైగా కార్యకర్తలు, నాయకులు, మహిళలు తరలి వస్తారని చెప్పారు. బహిరంగ సభకు, పాదయాత్రలో పాల్గొంటున్న కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకు, పెద్ద ఎత్తున భోజన వసతి ఏర్పాటు చేయననునట్లు తెలిపారు. గురువారం, శుక్రవారం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తామన్నారు. లోకేష్‌కు స్వాగతం పలికేందుకు శ్రేణులు భారీగా తరలిరావాలని కోరారు. ఈ మేరకు నాయకులతో శ్రీధర్ సమావేశమయ్యారు. నాయకులు వెన్నా సాంబశివారెడ్డి, ఎన్.కోటి, ఎం.శ్రీను, యు.రోశయ్య, జి.సూర్యనారాయణ, కృష్ణారావు పాల్గొన్నారు.

25న గుంటూరుకు బివి రాఘవులు రాక

ప్రస్తుత రాజకీయ పరిణామాలపై సభ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : ప్రస్తుత రాజకీయ పరిణామాలపై గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఈనెల 25న మధ్యాహ్నం 3 గంటలకు సభ నిర్వహించనున్నట్లు సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు తెలిపారు. సభకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతారని చెప్పారు. మండలంలోని ఖాజాలో గురువారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో రామారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నిత్యాసర, పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచిందని, ప్రజల ఆదాయాలు మాత్రం పెరగడం లేదని అన్నారు. మణిపూర్లో మూణ్ణెల్లుగా దాడులు జరుగుతున్నా కేంద్రం నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. విదేశాలు పట్టుకు తిరుగుతున్న ప్రధాని మోడీ మణిపూర్‌ను మాత్రం సందర్శించడం లేదన్నారు. రాజ్యాంగ విలువలకు కేంద్రంలోని బిజెపి తిలోదకాలిస్తోందని, మైనార్టీలపై దాడులకు తెగబడుతోందని మండిపడ్డారు. ఢిల్లీలో ఎన్నికైన ప్రభుత్వానికి హక్కులు లేకుండా లెఫ్టినెంట్ గవర్నర్‌కు అధికారాన్ని కట్టబెడుతూ రాష్ట్రాల హక్కులపైనా దాడి చేస్తోందన్నారు. ఏపీకి విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా అన్యాయం చేస్తోందని, అయినా ఇక్కడి అధికార ప్రతిపక్షాలు బిజెపిని భుజాన మోయడం సిగ్గుచేటని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, నాయకులు బి.కోటేశ్వరి, ఇ.నాగేంద్రారెడ్డి, ఇ.ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాశం రామారావు

జాడలేని వాన!

(మొదటిపేజీ తరువాయి)

కానీ సాగుకు సరిపడా నీరు ఇచ్చే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. పల్నాడులో గత రెండు నెలల కాలంలో వర్షాభావం వెంటాడుతోంది. జూన్ నెలలో 80.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 81.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జులైలో 131 మిల్లీ మీటర్లకు గాను 106.9 మిల్లీ మీటర్లే నమోదైంది. ఆగస్టు నెలలో139.8 మిల్లీ మీటర్లు నమోదు కావాల్సిఉండగా కేవలం 5 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. గతనెల 27 నుంచి జిల్లాలో వర్షాలు నిలిచిపోయాయి. అప్పటికే అంతంత మాత్రంగా ఉన్న వర్షాల పరిస్థితి గత 14 రోజుల నుంచి వర్షాలు లేక నీటి ఎద్దడి మరింత పెరిగింది. జూన్‌లో సాగు చేసిన పత్తిపైరు బెట్టకువచ్చే పరిస్థితి ఏర్పడింది. పల్నాడు జిల్లాలో 1.20 లక్షల ఎకరాల్లో మిర్చిసాగు అవుతుందని అంచనా వేయగా ఇప్పటివరకు మిర్చిసాగు కేవలం 2 వేల ఎకరాల్లోనే జరిగింది. మిగతా విస్తీర్ణంలో ఎప్పటికి పూర్తవుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది. 50 వేల ఎకరాల్లో కందిసాగు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం వెయ్యి ఎకరాల్లోనే వేశారు. ఈపరిస్థితి ఇలానేకొనసాగితే రానున్న కాలంలో పల్నాడు జిల్లాలోసేద్యంకు కష్టకాలం తప్పేలా లేదు.

గుంటూరు జిల్లాలో పుంజుకోని మెట్టపైర్లు

గుంటూరు జిల్లాలో పరిస్థితి కొంతమెరుగ్గా ఉన్నా ప్రస్తుతం మెట్ట పైర్లకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. జిల్లాలో 3.28 లక్షల ఎకరాల్లో పంటలు సాగు అవుతాయని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 1.25 ఎకరాల్లో సాగు జరిగింది. 1.65 లక్షల ఎకరాల్లో వరిసాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 75 వేల ఎకరాల్లో వరి సాగుచేశారు. 76 వేల ఎకరాల్లో పత్తిసాగు చేయాల్సి ఉండగా 40 వేల ఎకరాల్లోనే వేశారు. 56 వేల ఎకరాల్లో మిర్చి సాగు చేయాల్సి ఉండగా కేవలం 200 ఎకరాలు, పసుపు ఐదు వేల ఎకరాలకుగాను 2200 ఎకరాల్లో సాగుచేశారు. మరో 8 వేల ఎకరాల్లో ఇతర పంటలను సాగు చేశారని అధికారులు తెలిపారు. వర్షాభావం వల్ల జిల్లాలో పత్తి, మిర్చిసాగుపై రైతులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు.

క్రోసూరుకు లోకేష్ పాదయాత్ర

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడారు. గత నాలుగేళ్లలో 64 మందిని వైసిపి నాయకులు తమ పార్టీ కార్యకర్తలను మట్టుబెట్టారని లోకేష్ ఆరోపించారు. వేలాది మందిపై తప్పుడు కేసులు బనాయించారని అన్నారు. ఇక మా ఓపిక నశించింది... చంద్రబాబు ఆగమన్నా ఆగేది లేదు.. అని లోకేష్ ఆగ్రహం వెలిబుచ్చారు.

మైలురాయిని చేరుకున్న యువగళం!

దొడ్లేరులో 2400 కిలోమీటర్ల మైలురాయిని చేరుకోవడం ఆనందంగా ఉందని లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో నిర్మించనున్న ఎత్తిపోతల పథకానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించాను. దీనివల్ల పెదకూరపాడు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. తరువాత అనంతవరం గ్రామస్తులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ గ్రామానికి సాగర్ నీరు అందక ఆయకట్టు కింద ఉన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 80 ఏళ్ల పగడాల అనసూయమ్మ లోకేష్‌ను కలిశారు. సాంకేతిక కారణాలు చూపి తన పింఛను నిలిపివేశారని అన్నారు. లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షలమంది వద్ధుల పెన్షన్లను రద్దుచేశారని మండిపడ్డారు.

క్రోసూరులో ఘనస్వాగతం: క్రోసూరు శివారుకు చేరుకున్న లోకేష్ పాదయాత్రకు టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. భారీ దండలు, బాణసంచా కాంతులతో డప్పు వాయిద్యాలతో పండగ వాతావరణంలో లోకేష్‌కు టిడిపి నాయకులు స్వాగతం పలికారు.

నేటి పాదయాత్ర వివరాలు :

సాయంత్రం 3 గంటలకు క్రోసూరు శివారు నుంచి పాదయాత్ర ప్రారంభం.
3.30 గంటలకు క్రోసూరు 4రోడ్ల జంక్షన్‌లో స్థానికులతో మాటామంతి
4 గంటలకు క్రోసూరు అందుకూరు రోడ్డులో బహిరంగసభ
6.40 గంటలకు అందుకూరులో స్థానికులతో సమావేశం
రాత్రి 8.20 గంటలకు గార్లపాడు శివారు విడిది కేంద్రంలో బస

ఎదుగుదలకు నులిపురుగులు ఆటంకం

(మొదటిపేజీ తరువాయి)

జె.నివాస్ మాట్లాడుతూ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం రాష్ట్రం మొత్తం దాదాపు 5.20 కోట్ల మంది జనభా ఉండగా వారిలో 19 ఏళ్లలోపు వయస్సు ఉన్న సుమారు 1.10 కోట్ల మందికి మాత్రలు వేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. అందరికీ ఒకేరోజు మాత్రలు వేయడం వల్ల నులిపురుగుల జీవిత చక్రం బ్రేక్ అవుతుందన్నారు. బహిరంగ మల విసర్జన, చేతులు శుభ్రం చేసుకోకపోవటం వలన పిల్లలు నులిపురుగుల బారిన పడుతున్నారని, విద్యార్థులందరూ వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ, చేతులు శుభ్రపరుచుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నులిపురుగుల కారణంగా పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగదల లోపించి చదువుపై శ్రద్ధ లేకపోవటం, చిరాకు, అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. 10-19 ఏళ్ల బాలికల్లో రక్తహీనత, ఇతర ఆనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ఏడాదికి రెండు సార్లు తప్పనిసరిగా పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్ ఎస్.శ్రీనివాసరావు, డైరక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ వి.రామిరెడ్డి, ఆర్‌బిఎస్‌కె స్టేట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఇ.ప్రశాంత్, డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఏ.శ్రావణ్‌బాబు, డీఈవో శైలజ, డీపీఎం డాక్టర్ సిహెచ్.రత్నమన్మోహన్, చలమయ్య విద్యాసంస్థల కరస్పాడెంట్ రామకృష్ణ ప్రభు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా నరసరావుపేట మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.శోభారాణి అధ్యక్షత వహించగా కలెక్టర్ లోతేటి శివశంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత వ్యక్తిగత పరిశుభ్రత, దంత సందరక్షణ, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సి జాగ్రత్తపై విద్యార్థులకు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా వచ్చిన డబ్బులతో ఒక వాచి, అట్లాస్, ఒక స్పోర్ట్స్ షూను తల్లిదండ్రులను అడిగి కొనిపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె నోడల్ ఆఫీసర్, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ డాక్టర్ జి.చంద్రశేఖర్, కె.సాంబశివరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో ధర్నా

ప్రజాశక్తి- పొన్నూరు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట శనివారం 12 గంటల ధర్నా చేయనున్నట్లు ఫ్యాప్టో జిల్లా చైర్మన్ ఎం.కళాధర్ తెలిపారు. ధర్నా జయప్రదం కోసం పొన్నూరు ప్రాంత ఫ్యాప్టో సమావేశంలో పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. సమావేశానికి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి.సాయికృష్ణ అధ్యక్షత వహించగా కళాధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులపై ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేస్తున్న దాడులు ఆపాలన్నారు. టీచర్లు మానసిక వేధింపులతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని, ఒక రోజులో ఉపాధ్యాయుడికి ఉన్న బోధనా సమయానికి, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్యక్రమాలకు పొంతనే ఉండట్లేదన్నారు. దీని వల్ల విద్యార్థులకు నష్టం జరుగుతోందని, బోధనకు ఆటంకంగా మారిన యాప్‌ను రద్దు చేయాలని కోరారు. సిపిఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, పిఆర్‌సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై నిర్వహించే ధర్నాకు ఉపాధ్యాయులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, ఎస్‌టియు నాయకులు హనుమంత ప్రసాద్, ఎపిటిఎఫ్ 1938 నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, ఎం.వెంకయ్య, పి.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

రూ.2 కోట్ల స్వాహాపై మరోసారి విచారణ

(మొదటిపేజీ తరువాయి)

చెక్కులు పుట్టించి రూ.2 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. అప్పటి మేనేజర్ వెన్నపూస రమేష్‌బాబురెడ్డి, బ్యాంకులో పనిచేసే ప్రైవేట్ వ్యక్తి భాస్కరనేని నరసింహమూర్తి, మరికొందరు కలిసి జిడిసిసి బ్యాంకులో గతేడాది జూన్ 13న రూ.రెండు కోట్లు స్వాహా చేశారు. దీనిపై గతంలో బ్యాంకు, జిడిసిసి డిపార్ట్మెంట్ విచారణ జరిపి ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నేడు విచారణ చేపట్టినట్లు విచారణ అధికారి తాండన్ తెలిపారు.

ఇదిలా ఉండగా విచారణకు సరికొండపాలెంలోని బాధిత డ్వాక్రా సంఘాల మహిళలు సుమారు 100 మందికిపైగా హాజరయ్యారు. విచారణాధికారి సరిగా విచారణ చేయకుండానే తమతో సంతకాలు పెట్టించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహించారు. విచారణ స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరినా ఇవ్వడం లేదన్నారు. గతంలోనూ ఇలా రెండుసార్లు చేశారని, ఈ విచారణపైనా తమకు నమ్మకం లేదని అన్నారు. తమకు 20 ఏళ్లగా వెల్లటూరు కెనరా బ్యాంకులో ఖాతాలున్నాయని, జిడిసిసి బ్యాంకు మొహం కూడా తెలియని చెప్పారు. అయినా ఒక్కొక్క గ్రూపు పేరుతో రూ.10 లక్షలు రుణం తీసుకున్నట్టు మాకు నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. తమకు ఇతర బ్యాంకుల్లోనూ రుణాలూ ఇవ్వడం లేదని తారకరామా, సాయిరాం, జనని, ప్రియాంక, ధనలక్ష్మి, జస్వంత్, ఆరాధ్య, శాంతి తదితర డ్వాక్రా సంఘాల మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. జిడిసిసిబిలో తమకు రుణాలు లేవనే ధ్రువపత్రాలు ఇస్తేనే విచారణకు సహకరించి సంతకాలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ క్రమంలో విచారణ అధికారితో వాగ్వాదం తలెత్తింది. విచారణ నివేదిక పత్రం ఇవ్వకుంటే కలెక్టరేట్ వద్దే ఆందోళన చేస్తామని చెప్పారు. విచారణ అధికారి టాండన్ మాట్లాడుతూ విచారణ నివేదిక పత్రాలు బాధితులకు ఇవ్వటం కుదరదు అన్నారు. సరికొండపాలెం డ్వాక్రా సంఘాలకు బ్యాంకులో రుణాలు లేవని, సంతకాల ఫోర్జరీతో రూ.కోట్లు కాజేసారని చెప్పారు. విచారణకు బాధితులు సహకరిస్తేనే తాము విచారణ పూర్తి చేసి కలెక్టర్‌కు నివేదిస్తా మన్నారు.

సంజీవని ఉచిత ఆరోగ్య రథం సిబ్బందికి సన్మానం

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రజల సేవలో వసంతం పూర్తి చేసుకున్న సంజీవని ఉచిత ఆరోగ్య రథం సిబ్బందికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మండల కేంద్రం దుగ్గిరాలలోని యాదవపాలెంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో గత సంవత్సర కాలం నుండి నియోజకవర్గ ప్రజలకు వారు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా వారికి స్వీట్స్ ఇచ్చి సన్మానించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు 2022 ఆగస్టు 10వ తేదీన ఆయన చేతుల మీదుగా మండల కేంద్రం దుగ్గిరాలలో ఈ రథాన్ని ప్రారంభించారు. ఈ సంవత్సర కాలంలో 24 0 15 మందికి ఉచిత వైద్యంతో పాటు 63 84 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ 2019 లో ఓటమిపాలు అయినప్పటికీ నియోజకవర్గ ప్రజలు కుటుంబ సభ్యులుగా భావించి లోకేష్ పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పసుపులేటి కోటేశ్వరావు అనే వృద్ధుడికి గూడూరు వెంకటరావు ఆర్థిక సహాయాన్ని అందించారు.

సంజీవని ఆరోగ్య రథం డాక్టరుని సన్మానిస్తున్న చిత్రం

పాస్‌పోర్టు పోయినది

K 4139781, C 092040849, నెంబర్ గల పాస్పోర్ట్ లు 8-8-2023 తెనాలి పాత బస్సు స్టాప్ తెనాలి-గుంటూరు బస్సు లు ఆగు ప్రదేశం లో పోయినవి. ఎవరికీ అయినా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్స్ కి తెలియజేయగలరు.

లక్కోజు మాధురి,
D/o రవి,
డోర్.నెం.2-9-5,
రెడ్డివారి వీధి,
నందులపేట, తెనాలి,
గుంటూరు జిల్లా,
సెల్:8464950224

'దళిత క్రైస్తవులకు, దళిత ముస్లింలకు ఎస్‌సి స్టేటస్ కల్పించండి'

ప్రజాశక్తి-మంగళగిరి

మెట్రో రీజియన్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ బొంతపురి రవి ప్రకాష్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవులకు ఎస్సీ స్టేటస్ కల్పించాలని కోరుతూ గురువారం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ కాస్ట్ హెూదా సాధన కొరకు ప్రాథమిక హక్కులను ఉల్లంఘించిన 1950 రాష్ట్రపతి ఉత్తర్వులో పేరా 3 ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. దళిత క్రైస్తవులకు రాజ్యాంగ పరమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. మత ఆధారంగా 72 సం రాల నుండి వివక్షతకు గురి అవుతున్నా కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పోయిందని అన్నారు. కార్యక్రమంలో పలువురు పాస్టర్లు పిల్లి దయా రత్న కుమార్, బేతాళ సాల్మన్ రాజు, ధున్నా నాగయ్య, షేక్ సైదా, నండూరి బాలస్వామి, సారేకుక్క రాజ శేఖర్, నందిగం కోటిస్వామి, యేకసిరి రాజేష్, దొండపాటి శాంసన్, పెదప్రోలు పీటర్ తదితరులు పాల్గొన్నారు.

'స్థలం డాక్యుమెంట్లు ఉన్నాయి'

ప్రజాశక్తి - మేడికొండూరు

గత కొంతకాలం నుండి మండలం లోని పేరేచర్ల జంక్షన్ లో సత్తెనపల్లి రోడ్ లోని పంచాయతి కాంప్లెక్స్ పక్కనే ఉన్న స్థలము పంచాయతికి సంబంధించిందని కొందరు ఆరోపిస్తుండటం చర్చ నీయాంశ మైంది. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించి పూర్తి ఆధారాలను, డాక్యుమెంట్లను గురువారం బహి రంగ విలేకరుల సమావేశంలో మన్నవ నక్షత్రం వార సులు చూపించారు. సర్వే నెంబర్ 435/ఎ లోని రెండు ఎకరాల పట్టా భూమి స్థలం, మన్నవ నక్షత్రానికి చెందిందని కుమా రులు మన్నవ జోసెఫ్, బెర్నార్డ్, మనవడు చిన్నరాజులు తెలిపారు. ఆ రెండు ఎకరాల స్థలంలో ఉన్న ఒక సెంటు పంచాయతి కాంప్లెక్స్ పక్కన ఉందని తెలిపారు.

పంచాయతి సెక్రెటరీ రెహమాన్ వివరణ.

పంచాయతీ కాంప్లెక్స్ పక్కనే ఉన్న స్థలం గూగుల్ సర్వే కి అప్లై చేశామని ఆ సర్వేలో పూర్తి వివరాలు పట్టా భూమా, ప్రభుత్వ భూమి అనేది తెలుస్తుందని వివరణ ఇచ్చారు.

మంగళగిరిలో రాట్నాలు పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి: పట్టణంలోని 5, 6 వార్డులకు చెందిన మహిళలకు టిడిపి నాయకులు రాట్నాలు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పంపించిన మూడు రాట్నాలను టీడీపీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో మహిళ లబ్ధిదారులైన ఎం. దుర్గభవాని, రెడ్డి లక్ష్మి, బి.శివలకు టీడీపీ నాయకులు గురువారం రాట్నాలు అందజేశారు.

రోడ్డు ప్రమాదం

ప్రజాశక్తి-తాడేపల్లి

ెప న ం వ రా క్ జూనియర్ కళాశాల వద్ద గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనాన్ని దొండ కాయల లోడుతో వెళ్తున్న ఆటో ఢీ కొట్టింది. ద్విచక్ర వాహన దారుడికి తీవ్ర గాయాలు కావడంతో ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

బ్యాంక్ ఆఫ్ బరోడా (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)

నగరంపాలెం బ్రాంచి : ఫ్లాట్ నెం. 1బి, ఇందూస్ పామ్ అపార్ట్‌మెంట్, నగరంపాలెం రోడ్డు, గుంటూరు, ఎపి-522006

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు అనుబంధం -IV-ఎ (రూల్ 6 (2) & 8 (6) చూడవలెను)

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6 (2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు), తనఖాదారు (లు) మరియు హామీదారు (లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / చార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి వున్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత (లు)/ తనఖాదారు (లు)/హామీదారు (లు)/ సెక్యూర్డ్ అసెట్స్/లు/ బకాయిలు/రిజర్వ్ ధర /ఇ-వేలం తేది & సమయం, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	బకాయి మొత్తము	రిజర్వుధర, ధరావత్తు & బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం/భౌతికం	ఆస్తి తనిఖీ యొక్క తేది &సమయం
ఋణగ్రహీత : 1) శ్రీమతి గడ్డం జ్యోతి, భర్త : గడ్డం చిన్నారావు, డి.నెం. 88-1ఎ, డి.నెం. 1-540/1, బ్లాక్ నెం. 1, వార్డు నెం. 3, రైల్‌పేట, పెదవడ్లపూడి గ్రామం & పంచాయితీ, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, ఎపి - 522302. **సహ ఋణగ్రహీత : శ్రీ గడ్డం చిన్నారావు,** తండ్రి : శ్రీ గడ్డం వెంకన్న, డి.నెం. 88-1ఎ, డి.నెం. 1-540/1, బ్లాక్ నెం. 1, వార్డు నెం. 3, రైల్‌పేట, పెదవడ్లపూడి గ్రామం & పంచాయితీ, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, ఎపి- 522302. **సహ ఋణగ్రహీత : శ్రీ గడ్డం విద్యా వివేక్ ఆనంద్,** తండ్రి : శ్రీ గడ్డం చిన్నారావు, గ్రామ సచివాలయం, తాడేపల్లి -2, పశ్చిమ గోదావరి జిల్లా, ఎపి - 534431.	ది. 10-08-2023 నాటికి బకాయి మొత్తం : రూ. 44,61,018.55/- (అక్షరాలా నలభై నాలుగు లక్షల అరవై ఒక్క వేయి పద్దెనిమిది రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే) + 10-08-2022 నుండి వడ్డీ + చెల్లించని ఇతర ఖర్చులు మొ॥	రిజర్వు ధర : రూ. 39,40,000/- ధరావత్తు : రూ. 3,94,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 25,000/-	భౌతికంగా	తేది : 02-09-2023 సా॥ 4.00 గం॥ లకు
స్థిరాస్తుల వివరములు : గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ జిల్లా, పెదవడ్లపూడి గ్రామం & పంచాయితీ, గుంటూరు జిల్లా, డి.నెం. 88-1, డి.నెం. 1-540/1, బ్లాక్ నెం. 1, వార్డు నెం. 3, రైల్‌పేట, పెదవడ్లపూడి గ్రామం & పంచాయితీ, మంగళగిరి మండలం వద్ద 242 చ॥గ॥లు లేదా 202.34 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము అందలి ఆర్‌సిసి డాబా ఇల్లు. **హద్దులు : తూర్పు** : బండారు వెంకట సుబ్బారావు గారి స్థలము - 63 లింకులు,		**ఈ వేలం తేది & సమయం : ది. 12-09-2023 మ॥ 2.00 గం. నుండి సా॥ 6.00 గం. వరకు** మరిన్ని వివరాలకు క్యూ ఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి.		

దక్షిణం : బొల్లాపల్లి భారతి, పరమేశ్వరరావు గార్ల ఆస్తి - 78.75 లింకులు, **పడమర** : నున్నం రోశయ్య గారి డాబా ఇల్లు - 64 లింకులు, **ఉత్తరం** : 4 అడుగుల జాయింట్ పాసేజ్. పై **సరిహద్దుల మధ్య 242 చ॥గ॥లు లేదా 202.34 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము అందలి ఆర్‌సిసి డాబా ఇల్లు.**

అమ్మకం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ **https://www.bankofbaroda.in/e-auction.htm** నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి. మరియు **https://ibapi.in** కూడా చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు **అధీకృత అధికారి** యొక్క నెం. **0863`2236196,** మొబైల్ నెం. **8977513935** నందు సంప్రదించవచ్చును.

ప్రదేశం : నగరంపాలెం, గుంటూరు, తేది : 10-08-2023

ఆథరైజ్డ్ ఆఫీసర్, బ్యాంక్ ఆఫ్ బరోడా

తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలోని చిరు వ్యాపారులకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తోపుడు బండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి చేయూత నిచ్చేందుకు అమెరికాకు చెందిన చేతన ఫౌండేషన్ ముందుకు వచ్చిం దన్నారు. వారి సహకారంతో కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత నెలలో పది మందికి బండ్లు, ఐదుగురికి ట్రైసైకిళ్లు పంపిణీ చేశామన్నారు.

అలాగే,ఈ నెలలో 12 మంది వ్యాపారులకు బండ్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. చిరు వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. కార్య క్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)

నగరంపాలెం బ్రాంచి : ఫ్లాట్ నెం. 1బి, ఇందూస్ పామ్ అపార్ట్‌మెంట్, నగరంపాలెం రోడ్డు, గుంటూరు, ఎపి-522006

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు అనుబంధం -IV-ఎ (రూల్ 6 (2) & 8 (6) చూడవలెను)

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6 (2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు), తనఖాదారు (లు) మరియు హామీదారు (లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / చార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి వున్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత (లు)/ తనఖాదారు (లు)/హామీదారు (లు)/ సెక్యూర్డ్ అసెట్స్/లు/ బకాయిలు/రిజర్వ్ ధర /ఇ-వేలం తేది & సమయం, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	బకాయి మొత్తము	రిజర్వుధర, ధరావత్తు & బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం/భౌతికం	ఆస్తి తనిఖీ యొక్క తేది &సమయం
ఋణగ్రహీత : శ్రీ కుంచనపల్లి నాగేశ్వరరావు, తండ్రి : శ్రీ కుంచనపల్లి శ్రీరాములు, డి.నెం. 242, 2/5 లైన్, కృష్ణా నగర్, గుంటూరు జిల్లా - 522006. **సహ ఋణగ్రహీత : శ్రీమతి కుంచనపల్లి నాగ మల్లేశ్వరి,** భర్త : శ్రీ కుంచనపల్లి నరసింహారావు, డి.నెం. 242, 2/5 లైన్, కృష్ణానగర్, గుంటూరు జిల్లా - 522006	ది. 10-08-2023 నాటికి బకాయి మొత్తం : రూ. 22,83,763.00/- (అక్షరాలా ఇరవై రెండు లక్షల ఎనభై మూడు వేల ఏడు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే) + 10-08-2022 నుండి వడ్డీ + చెల్లించని ఇతర ఖర్చులు మొ॥	రిజర్వు ధర : రూ. 13,95,000/- ధరావత్తు : రూ. 1,39,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-	భౌతికంగా	తేది : 01-09-2023 బ్యాంక్ పనిదినము లలో
స్థిరాస్తుల వివరములు : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, పెదపలకలూరు గ్రామం, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా నందు క్రింద తెలుపబడిన ఆస్తులు ఉన్నవి. **ఎ-షెడ్యూల్ :** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, పెదపలకలూరు గ్రామం, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, డి.నెం. 507-1-ఎ నందు ఎకరా 0.36 సెంట్లు, డి.నెం. 507-2సి-1 నందు ఎకరా 0.59 సెంట్లు, డి.నెం. 507-1 నందు ఎకరా 1.27 సెంట్లు, డి.నెం. 507-3 వద్ద ఎకరా 0.21 సెంట్లు మొత్తం ఎకరా 2.43 సెంట్లు అందలి "అక్షర హోమ్స్' నందు 9854.38 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఎ & బి బ్లాక్‌లు. **అపార్ట్‌మెంట్‌కు హద్దులు : తూర్పు** : సర్కారు డొంక, **దక్షిణం :** ఆళ్ళ సాంబిరెడ్డి & యర్రం సీతారామిరెడ్డి గారి ఆస్తి, **మరలా తూర్పు** : ఆళ్ళ సాంబిరెడ్డి మరియు యర్రం సీతా రామిరెడ్డి గారి ఆస్తి, **మరలా దక్షిణం** : కాసా		**ఈ వేలం తేది & సమయం : ది. 12-09-2023 మ॥ 2.00 గం. నుండి సా॥ 6.00 గం. వరకు** మరిన్ని వివరాలకు క్యూ ఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి.		

సీతారావమ్మ గారి ఆస్తి, **పడమర** : అక్షర కన్‌స్ట్రక్షన్స్‌కి చెందిన స్థలము. **ఉత్తరం** : కందుల లక్ష్మిరెడ్డి గారి స్థలము. పై **సరిహద్దుల మధ్య 9854.83 చ॥గ॥లు లేదా 8239.92 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఆస్తి. బి-షెడ్యూలు :** ఎ-షెడ్యూల్‌కి చెందిన ఆస్తి నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 41.72 చ॥గ॥లు లేదా 34.88 చ॥మీ॥ల స్థలములో గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. 115. **హద్దులు : తూర్పు** : కామన్ కారిడార్, **దక్షిణం** : శూన్యాకాశము మరియు కామన్ లిఫ్ట్ ఈ ఫ్లాట్‌కి మరియు ఫ్లాట్ నెం. 114, **పడమర** : శూన్యాకాశము ఈ ఆస్తికి మరియు ఫ్లాట్ నెం. 110కి, **ఉత్తరం** : కామన్ కారిడార్, పై **సరిహద్దుల మధ్య "అక్షర హోమ్స్" బి బ్లాక్ నందు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. 115 దానికి చెందిన అన్ని హక్కులు మరియు కామన్ & జాయింట్ హక్కులు మరియు ఇతర అన్ని హక్కులు మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్ పార్కింగ్ ఏరియా**

అమ్మకం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ **https://www.bankofbaroda.in/e-auction.htm** నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి. మరియు **https://ibapi.in** కూడా చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు **అధీకృత అధికారి** యొక్క నెం. **0863`2236196,** మొబైల్ నెం. **8977513935** నందు సంప్రదించవచ్చును.

ప్రదేశం : నగరంపాలెం, గుంటూరు, తేది : 10-08-2023

ఆథరైజ్డ్ ఆఫీసర్, బ్యాంక్ ఆఫ్ బరోడా

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 29,953
మిర్చి ఎగుమతి	: 28,490
మిర్చి నిల్వ	: 12,162

మిర్చి ధరలు

	రూపాయలలో
334	10,500 - 23,500
నెం.5	14,000 - 20,500
273	14,500 - 21,000
341	9,000 - 23,000
సూపర్10	11,000 - 17,500
	నాన్ ఎసి
తేజ	9,000 - 24,500
బడిగె	11,200 - 26,000
దేవనూరు డీలక్స్	17,000 - 21,100
తాలుకాయలు	5,000 -14,000
	ఎసి
334	10,000 - 22,500
నెం.5	11,000 - 21,000
341	12,000 - 23,000
తేజ	11,000 - 23,500
బడిగె	14,000 - 25,000
దేవనూరు డీలక్స్	14,000 - 19,000
తాలుకాయలు	5,000 -13,000

భూముల రీ సర్వేపై జెసి సమీక్ష

ప్రజాశక్తి - పెదకూరపాడు

జగనన్న భూ హక్కు - భూ రక్ష పథకానికి సంబంధించిన రీ సర్వే పనులను సత్వరం పూర్తి చేయాలని అధికారులను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం సందర్శించిన ఆయన రీసర్వే తీరు, ఆన్‌లైన్‌లో నమోదు వివరాలను తనిఖీ చేశారు. నిర్దిష్ట కాల పరిమితిలోపు పనులు పూర్తి చేసి, అర్హత కలిగిన రైతులకు పత్రాలను అందించాలన్నారు. పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై పలు సూచనలు చేశారు. పరిశీలనలో ఆర్‌డిఒ రాజకుమారి, తహశీల్దార్ క్షమారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

'గోరుముద్ద' నిర్వహణపై పరిశీలన

ప్రజాశక్తి - అమరావతి : మండల కేంద్రమైన అమరావతిలోని శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్‌లో గోరుముద్ద అమలు తీరును అధికారులు, ప్రజాప్రతినిధులు గురువారం పరిశీలించారు. పాఠశాలలోని 40 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి ఎందుకు రావడం లేదని ఏజెన్సీ నిర్వాహకులు, హెచ్‌ఎం మాజేటి సీతారామాంజనేయులును అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని చెప్పారు. అనంతరం జాతీయ నులిపురుగుల వారోత్సవాలు పురస్కరించుకొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడంతోపాటు పరిశుభ్రతంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిపి ఎం.హనుమంతరావు, ఎంపిడిఒ ఉమాదేవి, తహశీల్దార్ విజయశ్రీ, ఎంఇఒ శ్రీనివాసరావు, శివబాబు, డాక్టర్ శివరత్న కుమార్, డాక్టర్ రవిబాబు, ఆరోగ్య విస్తరణ అధికారి ఎమ్‌డి షకిల్, ఎంఎల్‌హెచ్‌పి త్రిష, మరియన్న, ఆశాలు, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

ఘనంగా మహేష్‌బాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : హీరో మహేష్‌బాబు 48వ పుట్టినరోజు సందర్భంగా గురువారం నరసరావుపేట రైల్వే స్టేషన్ సమీపంలోని లూథరన్ అంధుల పాఠశాల ప్రాంగణంలో టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ-మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు ఎమ్‌డి ఫారూఖ్‌బాబు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ బులియన్ మర్చంట్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ పాల్గొని కేక్ కట్ చేసి అంధ విద్యార్థులకు పంచిపెట్టారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించి మాట్లాడారు. పి.వెంకటరావు, బి.కొండాలరావు, వెంకటేశ్వరరావు, షేక్.మస్తాన్ షరీఫ్, థామస్, ఎం.సుబ్రమణ్యం, ఎం.చంద్రా, ఎల్.రాములు, ఎ.తిరుపతయ్య, కె.సుబ్బారావు, షంషీర్‌అలీ, నాగేశ్వరరావు, కె.పౌలు, షేక్ నబిబాజీ, కె.శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నరసరావుపేటలో జెండావిష్కరణ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 50వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల జెండాలను ఆవిష్కరించారు. ఇందులో భాగంగా గురువారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని కార్యాలయం వద్ద జెండాను జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్, పిడుగురాళ్లలోని ప్రాంతీయ కార్యాలయం వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి ఆవిష్కరించి మాట్లాడారు. 1974లో యుటిఎఫ్ ఆవిర్భవించిందని, అప్పటి నుండి ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేసిందని చెప్పారు. పోలీస్ నిర్బంధాలను నాయకులు ఎదుర్కొన్నారని, హక్కుల కోసమే కాకుండా బాధ్యతలనూ ముఖ్యమైన కార్యాచరణగా నిర్వహించారని చెప్పారు. ఈ ఒరవడిని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వాల విధానాల వల్ల ప్రాథమిక పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. యుటిఎఫ్ సామాజిక స్పృహలో భాగంగా పీడిత ప్రజల కోసం అంబలి కేంద్రాలు అన్నదాన, కార్యక్రమాలు, వైద్య సేవలు, కరోనా కష్టకాలంలో రూ.లక్షల విరాళాలను అందించడంలో ముందు పీఠిన ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.మోహన్‌రావు, ఎ.భాగేశ్వరిదేవి, జె.వాల్యానాయక్, ఎం.సుందర్‌రావు, చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు, వై.శ్రీనివాసరావు, మల్లికాబేగం, ఉషాసౌరిరాణి పాల్గొన్నారు. పిడుగురాళ్లలోని ప్రాంతీయ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ సారథి మాట్లాడారు. ఖాసిం పీరా, జమాల్, జి.ప్రసాద్, సాంబశివరావు, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, పి.నాగేశ్వరరావు, ఎం.జాకబ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మాచర్లలోని పెన్షనర్స్ హాలు వద్ద జెండాను ఆవిష్కరించారు. పెన్షనర్స్ నాయకులు మాట్లాడిన అనంతరం యుటిఎఫ్ సీనియర్ నాయకులు గాలిబ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల్లో అతి పెద్దదైన యుటిఎఫ్ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలపై ఎనలేని కృషి చేస్తోందని చెప్పారు. నాయకులు నాసర్‌రెడ్డి, శాంతాబాయి, జెవికెస్ ప్రసాద్, పి.రామారావు, నాగరాజు, కేశవరెడ్డి పాల్గొన్నారు. దాచేపల్లిలోని కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిత్యం యుటిఎఫ్ పోరాడుతోందని చెప్పారు. మండల ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్‌కుమార్, నాయకులు ఎల్.వాసుదేవ్, మస్తాన్‌వలి, జి.శ్రీనివాసరావు, కె.మోజేష్, పి.రాజారావు, సాగర్‌బాబు పాల్గొన్నారు.

నేడు పోపూరి రామారావు 4వ వర్ధంతి

ప్రజాశక్తి - యడ్లపాడు



సిపిఎం సీనియర్ నాయకులు పోపూరి రామారావు 4వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రమైన యడ్లపాడులోని పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రంలో స్మారక ఉపన్యాసం నిర్వహించనున్నారు. 'దేశ సంపద దోపిడి - ప్రజలపై భారాలు - కార్పొరేట్లకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు' అంశంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డి ప్రసంగిస్తారు.

పోపూరి రామారావు యడ్లపాడులో మధ్యతరగతి రైతు కుటుంబంలో 1940 జనవరి 1న రాజమ్మ, హనుమయ్య. భార్య అంజమ్మ దంపతులకు జన్మించారు. గ్రామంలోనే ఎనిమిదో తరగతి వరకు చదివిన రామారావు బాలల సంఘం నుంచి కమ్యూనిస్టు పార్టీలో పనిచేశారు. సిపిఎం గ్రామ కార్యదర్శిగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఎన్నో పోరాటాలు, ఆందోళనల్లో కీలకంగా వ్యవహరించి సిపిఎం అభ్యున్నతికి పాటుపడ్డారు.

యడ్లపాడుకు చెందిన పోపూరి వెంకట సుబ్బారావు గుంటూరులో ఉండి చదువుతూ కమ్యూనిస్టు భావాల వైపు ఆకర్షితులు కాగా ఆయన ప్రభావంతోనే గ్రామంలో యువజన సంఘం ఏర్పాటు చేశారు. అందులో రామారావు పని చేశారు. గ్రామంలో పిచ్చిమానిక కొలతకు వ్యతిరేకంగా, పాలేర్లు, వ్యవసాయ కార్మికులు, రైతు సమస్యలపై సంఘాలు ఏర్పాటు చేసి ఆందోళను నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీలో చీలిక సందర్భంలో సిపిఎం వైపు నిలబడ్డారు. రైతు, వ్యవసాయ కూలీల సమస్యలపై కీలకంగా పని చేశారు. గ్రామంలోని ఎర్ర చెరువు ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాలు దక్కడంలో, అక్కడ వారు నివాసం ఉండడంలో రామారావు కీలకంగా వ్యవహరించారు. నక్కవాగును ఆనుకుని ఉన్న ప్రాంతంలో కొంత భాగాన్ని నాయీబ్రాహ్మణ కాలనీగా ఆమోదింపజేశారు. ఎన్నో ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడ్డారు.

ఐవోటీపై కృష్ణవేణి మహిళా ఇంజినీరింగ్‌లో సదస్సు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ)పై నరసరావుపేట మండలం కేసానుపల్లి పరిధిలోని కృష్ణవేణి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కందుకూరు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ వి.కోటేశ్వరరావు హాజరయ్యారు. ఐవోటీ, వాటి అప్లికేషన్లపై విద్యార్థులకు ఆయన వివరించారు. కళాశాల చైర్మన్ మెదరమెట్ల శేషగిరిరావు మాట్లాడుతూ ప్రపంచం అంతా ఇంటర్నెట్ రంగంతో ముడిపడి ఉందని, వాటికి సంబంధించిన అప్లికేషన్లు ఎన్నో రంగాలలో విస్తృతంగా ఉన్నాయని చెప్పారు. వాటిని నేర్చుకొని జీవితంలో మంచి ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరిధి మేరకే ఇంటర్‌నెట్‌ను వినియోగించాలని, లేకుంటే అనర్థాలకు దారితీస్తుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాదినేని రామారావు మాట్లాడుతూ ఐవోటీ కోర్సులకు ఎంతో డిమాండ్ ఉందని, వాటికి సంబంధించిన ఎప్పటికప్పుడు శిక్షణ తీసుకుంటూ అప్‌డేట్ అవ్వాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ జె.రవిశంకర్, కో-ఆర్డినేటర్ ఎం.రాధిక పాల్గొన్నారు.

ముఖ్యఅతిథి ప్రొఫెసర్ కోటేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యార్థిని

దొడ్లేరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో అప్రైజర్ చేతివాటం

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని దొడ్లేరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్‌లో ఖాతాదారులు తనఖా పెట్టిన బంగారంలో అప్రైజర్ అవినీతికి పాల్పడినట్లు అధికారులు గుర్తించి సోదాలు చేస్తున్నారు. సుమారు రూ.రెండు కోట్ల వరకు చేతివాటం చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు ఆడిట్ చేపట్టారు. బాధితులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని, పూర్తి వివరాలు ఇంకా రావాల్సి ఉందని చెబుతున్నారు.

రాయితీపై వైద్య పరీక్షలు, మందులు

హన్విత హాస్పిటల్ అధినేత డాక్టర్ పచ్చవ గిరిబాబు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని తమ హాస్పిటల్ 4వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 31 వరకు ఉచిత షుగర్ పరీక్షలతో పాటు ఇతర అన్ని పరీక్షలలో 40 శాతం, షుగర్ మందుల్లో 10 శాతం రాయితీ సదుపాయం కల్పిస్తున్నామని హన్విత హాస్పిటల్ అధినేత డాక్టర్ పచ్చవ గిరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ వార్షికోత్సవం సందర్భంగా బిపి, షుగర్, థైరాయిడ్ పేషంట్లకు ఉచిత ఓపీ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే తమ ఆస్పత్రిలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. క్రిటికల్ కేర్, షుగర్, బిపి, గ్యాస్ ట్రబుల్, పాము కాటు, తేలుకాటు, పురుగు మందు తాగిన వారికి అత్యాధునిక ఐసియు, వెంటిలేటర్ సౌకర్యంతో జనరల్ వైద్య సేవలు 24 గంటలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రతినెలా 9వ తేదీన షుగర్, బిపి, థైరాయిడ్, వ్యాధులకు ఓపీ, షుగర్ పరీక్షలు ఉచితంగా చేస్తున్నామన్నారు. చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పచ్చవ విజేత (పావులూరి) నవజాత శిశువు, చిన్న పిల్లల వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు. రేడియంట్ వార్మర్, సిపిఎపి, వెంటిలేటర్, హెచ్‌ఎఫ్ఒ సదుపాయం, చిన్నారులకు అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు వేసే సదుపాయం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విఆర్ఎల సమస్యల పరిష్కారానికి 25న చలో విజయవాడ

జయప్రదం చేయాలని విస్తృత సమావేశాలు

ప్రజాశక్తి- ఫిరంగిపురం, ప్రత్తిపాడు

విఆర్ఎల సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగదని, ప్రభుత్వం వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలని గుంటూరు జిల్లా విఆర్ఎల సంఘం (సిఐటియు) అధ్యక్షులు వడ్డే బాజీబాబు పిలుపునిచ్చారు. గురువారం ప్రత్తిపాడు, ఫిరంగిపురంలో నిర్వహించిన విస్తృత సమావేశంలో ఆయన పాల్గొని ప్రసం గించారు.

ప్రత్తిపాడు తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో బాజీబాబు మాట్లాడుతూ విఆర్ఎల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించకుండా తక్షణమే ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షులు బి లక్ష్మణరావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 25న జరుగు చలో విజయవాడ జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో చంద్రశేఖర్, కోటి, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో మండల విస్తృత సమావేశం కరీమూన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బాజీబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగానే విఆర్ఎలకు పేస్కేల్ అమలు చేయాలని, అర్హత ఉన్న విఆర్ఎలలకు వీఆర్వోగా ప్రమోషన్ ఇవ్వాలని, నామినీలుగా పని చేస్తున్న విఆర్ఎలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో వీఆర్ఏ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న ధర్నా శిబిరం వద్దకు వచ్చి జగన్మోహన్ రెడ్డి మన ప్రభుత్వం వచ్చిన వెంటనే పరి ష్కరిస్తామని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిపోయినా హామీలుగా మిగిలాయన్నారు. గత ప్రభుత్వ ఇచ్చినటు వంటి డి ఏ కూడా తిరిగి రికవరీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ పోరా డందే హక్కులు సాధించుకోలేమన్నారు. విఆర్ఎల హక్కుల కోసం నిర్వహించే పోరాటాల్లో అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బి లక్ష్మణరావు, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి యస్.యం.వలి, ఆదాం షఫీ, రసూల్ తదితరులు మాట్లాడారు. నూతన విఆర్ఎల సంఘం మండల అధ్యక్షులుగా ఆదాంషఫీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఫిరంగిపురంలో

ప్రత్తిపాడులో

నీటిలోనే 250 ఎకరాల వెదసాగు పొలాలు

సమస్య పరిష్కరించాలని తహశీల్దార్‌కు రైతు సంఘం నాయకుల వినతి

ప్రజాశక్తి - దుగ్గిరాల

నేటికీ నీటిలోనే 250 ఎకరాల్లో వెద పద్ధతిలో సాగుచేసిన వరి నానుతుందని, అధికారలు పట్టించుకుని తక్షణం రైతులకు సాయం చేయాలని రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకర్ డిమాండ్ చేశారు. గురువారం దుగ్గిరాల మండలం చిలువూరులోని నీటిలోనే ఉన్న పంట పొలాలను రైతు సంఘం బృంద నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జొన్నా శివశంకర్ మాట్లాడుతు గత నెలలో భారీ వర్షాలు కురవడంతో సుమారు 250 ఎకరాలు వరి విత్తనాలు వెద పెట్టినవి దెబ్బతిన్నాయని అప్పటి నుండి ఇప్పటి వరకు పంటపొలాలలో నీరు బయటకు వెళ్ళలేదని చెప్పారు. ఖరీఫ్ సీజన్ సమయం మించి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యని పరిష్కరించాలని మండల తహసీల్దార్ మల్లేశ్వరికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నాయకులతో మాట్లాడుతు వెంటనే పంటపోలాలు స్వయంగా పరిశీలించి రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యం. నాగమల్లేశ్వరావు, రైతు సంఘం మండల కార్యదర్శి వైబ్రహ్మేశ్వరావు, కౌలురైతు సంఘం మండల అధ్యక్షులు యన్ యోగేశ్వరావు, కౌలురైతు సంఘం నాయకులు బి అమ్మిరెడ్డి, యం. కోటేశ్వరరావు, కఱ్ఱి. దావీదు, జి. బాలచంద్రుడు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

12న అమరవీరుల సంస్మరణ సభ

ప్రజాశక్తి-తెనాలి: ఈనెల 12న క్విట్ ఇండియా అమరవీరుల సంస్మరణ సభ పాతబస్టాండ్ వద్ద గల అమరవీరుల స్థూపాలున్న రణరంగచౌక్ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎం.జస్వంతరావు గురువారం తెలిపారు. స్థానిక శాసనసభ్యులతో పాటు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, పలువురు రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొనన్నుట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పలువురు స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించనున్నామన్నారు.

టిడిపిలోకి ఉండవల్లి శ్రీదేవి?

ప్రజాశక్తి - తుళ్లూరు

తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి టిడిపిలో చేరుతున్నారని ప్రచారం జోరుగా సాగుతోంది. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు గురువారం ఆమె తన భర్తతో కలిసి శ్రీకాకుళం వెళ్ళడం టిడిపిలోకి వెళుతున్నారన్న ప్రచారానికి బలం చేకూరుతోంది. శ్రీదేవి ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారంటూ వైసిపి నాయకత్వం ఆమెను సస్పెండ్ చేసింది. దీంతో ఆమె గుంటూరు నుంచి హైదరాబాద్‌కు మకాం మార్చారు. కొన్ని నెలలుగా ఆమె రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. అనూహ్యంగా ఆమె శ్రీకాకుళంలో చంద్రబాబును కలిసేందుకు రావడం అందరిలోనూ ఆసక్తి కలిగించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను తాడికొండ నియోజక వర్గంలోకి రాకుండా వైసిపి కార్యకర్తలు, గుండాలు తన ఆఫీస్‌పై దాడి చేశారని, తనను తరిమి తరిమి కొట్టారని వాపోయారు. తాను కష్టంలో ఉన్నప్పుడు చంద్ర బాబు, లోకేష్ మీడియా ద్వారా మద్దతు ఇచ్చారని చెప్పారు. అందుకు కతజ్ఞత చెప్పేందుకు వచ్చానన్నారు. టిడిపిలో చేరుతున్నారా.. అన్న ప్రశ్నకు త్వరలో తన నిర్ణయం చెబుతానన్నారు. ఈ సందర్భంగా అమరావతి రాజధాని పై, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఆమె ప్రభుత్వం పై విమర్శలు చేశారు. కాగా శ్రీదేవి గురువారం రాత్రి చంద్రబాబును కలిసి మాట్లాడే అవకాశం ఉందని తెలుస్తోంది.



ఇద్దరు బైక్ దొంగలు అరెస్ట్

రూ.3.30 లక్షల విలువైన మూడు వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-తెనాలి:

చెడు వ్యసనాలకు బానిసలై బైక్‌లు అపహరిస్తున్న ఇరువురు యువకులను పట్టణ త్రీటౌన్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. వారి నుంచి మూడు బైక్‌లు స్వాదీనం చేసుకున్నారు. త్రీటౌన్ సిఐ ఎస్.రమేష్‌బాబు వెల్లడించిన వివరాల ప్రకారం గుంటూరు నెహ్రూనగర్‌కు చెందిన వేముల రేణుకారావు(18) అలియాస్ పండు, కాపు అశ్విన్ శరత్ బ్రహ్మతేజ(14) ఇరువురూ స్నేహితులు. చిన్నవయసులోనే చెడు అలవాట్లకు బానిసలయ్యారు. ఈ నేపథ్యంలో కొద్ది రోజుల క్రితం కాపు అశ్విన్ భరత్ బ్రహ్మ తేజ తెనాలి బుర్రిపాలెం రోడ్డులోని తన అక్క ఇంటికి వేముల రేణుకారావుతో కలిసి వచ్చాడు. అదే సందర్భంలో ఇరువురూ కలిసి తెనాలి పినపాడు ప్రాంతంలో బజాజ్ పల్సర్ బైక్‌ను, హీరో గ్లామర్ బైక్‌ను, అలాగే చెంచుపేట డొంకరోడ్డులో మరో పల్సర్ బైక్‌ను దొంగిలించారు. బైక్ అపహరణపై పడమటి విశ్వేస్‌కుమార్ పిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. పగడ్బందీ సమాచారంతో నిందితుల కదలికలపై నిఘా ఉంచారు. గురువారం స్థానిక జెఎంజే కళాశాల వద్ద ఇరువురినీ అదుపులోకి తీసుకున్నారు. విచారణలో మొత్తం మూడు బైక్‌ల అపహరణపై వారు సమాచారం ఇచ్చినట్లు సిఐ చెప్పారు. వారి నుంచి అపహరణకు గురైన బైక్‌లను స్వాదీనం చేసుకున్నారు. సమావేశంలో ఎస్ఐ వెంకటేశ్వ ర రావు, కానిస్టేబుల్స్ అంకయ్య, రంజిత్ పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న బైక్‌లతో సిఐ, సిబ్బంది

ట్యూషన్ పాయింట్ పరిశీలన

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి బాల్సోత్సవం ఆధ్వర్యంలో పట్టణంలోని సుందరయ్యనగర్ నిర్వహిస్తున్న ట్యూషన్ పాయింట్‌ను రాష్ట్ర బాలోత్సవాల కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి గురువారం పరిశీలించారు. ట్యూషన్ పాయింట్‌లో పిల్లలను అడిగి చదువుపై అనేక విషయాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయునికి అభినందనలు తెలిపారు. మరింత మెరుగైన పద్ధతులు అవలంభించాలని విజ్ఞప్తి చేశారు. బాలోత్సవం ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ రకాల కాంపిటేషన్ పోటీలకు పిల్లలను పంపించాలని కోరారు. రెండు నెలలకోసారి తల్లిదండ్రులతో మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పి.రామచంద్రరావు పాల్గొన్నారు.

తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

ప్రజాశక్తి-తాడేపల్లి :ఉండవల్లి, పెనుమాక గ్రామాలకు ట్రాఫిక్ కష్టాలు త్వరలోనే తీరనున్నాయి. స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి గురువారం చివరి దశకు వచ్చిన తారురోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. రూ.2.5 కోట్లతో ఈ పనులు జరుగుతున్నాయి. గతం నుంచే అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహనదారులకు రోడ్డు పనులు పూర్తయితే ఇబ్బందులు తప్పుతాయని చెప్పారు. ప్రకాశం బ్యారేజీ వద్దకు తొందరగా చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎంసి కమిషనర్ యు.శారదాదేవి, డిఇ కృష్ణారెడ్డి, ఎఇ కిషోర్‌రెడ్డి, భాస్కరరెడ్డి, సాంబిరెడ్డి పాల్గొన్నారు.

రోడ్లమీదకు ఆవులు రాకుండా చూడాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇటీవల మంగళగిరి పట్టణంలో తీవ్ర ఆందోళన కలిగించిన ఆవులు రూరల్ ప్రాంతాలకు వచ్చాయి. తాడేపల్లి పట్టణంలోని డోలాస్‌నగర్ దాటిన తరువాత రోడ్డు మీదకు వచ్చిన ఆంబోతులు, ఆవులు ఒక దానితో ఒకటి తలపడి స్థానికులను భయందోళనకు గురి చేశాయి. ఈ మార్గంలో పెద్దఎత్తున ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు, ఆర్‌టిసి బస్సులు అతి వేగంతో వెళ్తూ ఉంటాయి. ప్రమాదం జరిగాక బాధ పడే కంటే జరగకముందే అధికారులు తగిన చర్యలు తీసుకుని ఆవులను రోడ్ల మీదకు రాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

13న చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి-తాడేపల్లి :మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు సీనియర్స్, జూనియర్స్, సబ్‌జూనియర్స్ విభాగాల్లో చిత్రలేఖనం పోటీలు జరుగుతున్నాయి. గురువారం రూరల్ గ్రామాలైన చిర్రావూరు, వడ్డేశ్వరం తదితర పాఠశాలల్లో మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, నిర్వాహకులు నరసింహ ఆయా పాఠశాలలకు వెళ్లి బ్రోచర్లు పంపిణీ చేశారు. ఇప్పటి వరకు వచ్చిన సమాచారం ప్రకారం సుమారు 200 మంది విద్యార్థులు చిత్రలేఖనం పోటీల్లో పాల్గొనడానికి ముందుకొచ్చారు. పోటీల పట్ల వివిధ పాఠశాలల్లోని విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు. పోటీలను జయప్రదం చేయాలని బాలోత్సవం కమిటీ ఓ ప్రకటనలో కోరింది.

పెంచిన విద్యుత్ ఛార్జీలపై సిపిఎం సర్వే

ప్రజాశక్తి-మంగళగిరి :రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై గురువారం మంగళగిరి పట్టణంలోని ఎనిమిదో వార్డులో సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో స్థానికులు సిపిఎం నాయకులకు విద్యుత్ సమస్యలపై తెలిపారు. రూ.240 కరెంటు కాలితే ట్రూ ఆఫ్ చార్జీ, కస్టమర్ చార్జీ, లైన్ బాయ్స్ చార్జీ తదితర చార్జీలతో రూ.250 అదనంగా పడుతుందని తెలిపారు. ప్రతి కరెంట్ బిల్లు కూడా ఇదే విధంగా ఉంది. ఇతర బిల్లులను ఉపసంహరించుకోవాలని సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే శ్రీనివాసరావు, డి రామారావు, ఎస్ నరసింహారావు, టి హేమ సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

చేనేత, హస్తకళా ప్రదర్శనను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తెనాలి: స్థానిక పుట్టి నాగేశ్వరరావు కల్యాణ మండపంలో (పాత సత్యనారాయణ టాకీస్) ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ప్రదర్శన, అమ్మకాలను గురువారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివ కుమార్ ప్రారంభించారు. ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకోసం ఏర్పాటు చేసిన ప్రదర్శనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేనేత, హస్తకళలకు చేయూత నివ్వాలన్నారు. ఎగ్జిబిషన్ ఆర్గనైజర్ ఎం.పవన్‌కుమార్ మాట్లాడుతూ ప్రదర్శన, అమ్మకాలు వచ్చేనెల 3వ తేదీ వరకూ ఉంటాయన్నారు. కలంకారి శారీస్, డ్రెస్ మెటీరియల్స్, పోచంపల్లి బెడ్ షీట్స్, మంగళగిరి, పొద్దుటూరు, చేబ్రోలు ఖాదీ వస్త్రాలు, గద్వాల్ శారీస్, పట్టు చీరలు తమ వద్ద లభిస్తాయన్నారు. అలాగే ఏటిపాక, కొండపల్లి బొమ్మలు, మంచి ముత్యాలు, ఆయుర్వేద ఔషదాలు, లెథర్ బ్యాగులు, జ్యూట్ బ్యాగులు, షారాన్‌పూర్ ఉడెన్ లాకర్స్ ప్రదర్శనలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో రాహుల్‌కుమార్, విజయకుమార్, సుమేత్, అశోక్, కిషన్, అవినాష్, ఆర్యే, యోగిజారు, శేఖర్ పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి-పెదకూరపాడు

జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా మండలంలో 8654 మందికి ఆల్బెండజోల్ మాత్రలు మింగించినట్లు ఎమ్మెల్యే నంబూరు శంకరావు తెలిపారు. మండలంలోని 75 తాళ్లూరు ఆస్పత్రిలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. రక్తహీనత, శారీరక బలహీనతకు ప్రధాన కారణమయ్యే నులి పురుగులను నిర్మూలించుకోవాలని, దానికి 1-2 సంవత్స రాల వారికి 200 ఎం.జి మోతాదు, 3 నుండి 19 సంవత్స రాల వారికి 400 ఎం.జి, ఆల్బెండజోల్ మాత్రలను తప్పకుండా వేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. **సత్తెనపల్లి రూరల్:** ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ, ఎయిడెడ్ ,ప్రైవేట్‌పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు.సత్తెనపల్లి రూరల్ మండలం వ్యాప్తంగా 2 నుండి 19 ఏళ్ల లోపు ఉన్న 12, 965 మంది పిల్లలకు గాను 11,684 మందికి అల్బెండజోల్ మాత్రలు మింగించారు. మండల అభివృద్ధి అధికారి జి.

ఆల్బెండజోల్ మాత్రలు విద్యార్థి నోటిలో వేస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

సత్య నారాయణ, ఫణిదం పి.హెచ్.సి.వైద్యాధికారి డాక్టర్ వి. ప్రదీప్ మండల విద్యా శాఖాధికారులు శ్రీనివాసరావు, శ్రీ రాఘవేంద్రరావు మాదల అడ్డరోడ్డులోని మహాత్మా జ్యోతిబా పూలే ఎపి బిసి బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి మాత్రల పంపిణని పర్యవేక్షించారు. డాక్టర్ యు. శ్రీలక్ష్మి కవిత మండలంలోని రామకృష్ణాపురంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. **సత్తెనపల్లి టౌన్:** జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కించుకుని స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. **యడ్లపాడు:** వంకాయల పాడులో నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శోభారాణి పరిశీలించారు. **అమరావతి:** మండల పరిధి లోని వైకుంఠపురంలోని అంగన్వాడి సెంటర్, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి మాత్రలు పంపిణీ చేశారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి- పెదకూరపాడు: నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులను మీడియా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శంకరరావు గురువారం పరిశీలించారు. 75 తాళ్లూరులో ప్రాథమిక పాఠశాల, పెదకూరపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, క్రోసూరు మండలం ఊటుకూరు జగనన్న కాలనీ, క్రోసూరు పాలిటెక్నిక్ కాలేజ్ తో పాటు అమరావతి - బెల్లకొండ డబుల్ రోడ్డును సందర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.655 కోట్లతో నియోజకవర్గంలో అభివద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

వార్డు సభ్యుల ఎన్నికకు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని బొమ్మరాజుపల్లి,ఉప్పరపాలెం గ్రామ పంచాయతీలలో వార్డు సభ్యుల ఉప ఎన్నికలలో పోటీకి అభ్యర్థులు గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. బొమ్మరాజుపల్లిలో రెండు వార్డులకు సంబంధించి 1వ వార్డులో బోయిన పెద్ద సోమయ్య, కాటం చిన్న వెంకటేశ్వర్లు ,7 వ వార్డులో పోర్ల నరసింహారావులు,బాణావతి చిన్న నాయక్ నామినేషన్లు వేశారు. నామినేషన్ పత్రాలను స్టేజ్ వన్ అధికారి ఆర్.రామారావుకు అందజేశారు.ఉప్పరపాలెంలో 8వ వార్డులో మేకల వెంకటేశ్వర్లు, సరిబోయిన బాలకృష్ణ అనంతరం నామినేషన్ పత్రాలను స్టేజ్ వన్ అధికారి మల్లికార్జున రావుకు అందజేశారు.

అంగన్వాడీ స్కూల్ కు అసిస్ట్,ఐటిసిల సహకారం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలం పరిధిలోని తిమ్మాపురం గ్రామం లోని ఎస్సీ కాలనీలోని అంగన్వాడి స్కూల్ లోని పిల్లలకు అసిస్ట్, ఐటిసి సంస్థల సహకారంతో టాయిలెట్ బ్లాక్, హ్యాండ్ వాష్ లు కట్టించేందుకు గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ శాంతకుమారి, సర్పంచ్ ప్రభావతి, అసిస్ట్ అసోసియేట్ డైరె క్టర్లు కృష్ణ హరీష్, విష్ణు ప్రియ, డిప్యూటీ డైరెక్టర్ రామారావు, కోఆర్డినేటర్ లు శ్రీనివాసరావు, డేవిడ్ పాల్గొన్నారు.

రాయపాటి పురుషోత్తం పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండల వైకాపా కన్వీనర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సత్తెనపల్లి వైయస్సార్ పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో నాయకులు, అభిమానులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేకు ఆయన కట్ చేశారు. వైకాపా నాయకులు ప్రజాప్రతినిధులు రాయపాటి పురుషోత్తం కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి ,మునిసిపల్ వైస్ చైర్మన్ నాగుల్ మీరాన్ , పక్కాల సూరిబాబు , రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళ విజయభాస్కర్ రెడ్డి, 24 వార్డ్ కౌన్సిలర్,పల్నాడు వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివ ప్రసాద్, ధూళిపాళ్ల బ్యాంక్ చైర్మన్ నలబోతు శివన్నారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్, యలవర్తిపాటి ఈసా, సంకటి శ్యాంసన్, నందిగం యలమంద తదితరులు పాల్గొన్నారు

సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ప్రజాశక్తి-పెదకూరపాడు

ఆపదలో వున్నవారికి ఆపన్న హస్తం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ వారికి ఉపయోగపడుతుందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే కార్యా లయంలో లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. అమరావతి మండలం మల్లాదికి చెందిన గోనెల శివాజీకి రూ.43,000, అమరావతికి చెందిన లక్ష్మి శారదకు రూ.55,000, క్రోసూరు మండలం దొడ్లేరుకు చెందిన సయ్యద్ మహమ్మద్‌కు రూ.45,000, పెదకూరపాడు మండలం లగడపాడుకి చెందిన మైనేని సతీష్‌కు మంజూరైన రూ.18,000 చెక్కులను వారికి ఎమ్మెల్యే అందజేశారు. అనారోగ్యంతో బాధపడే వారు, వైద్యానికి ఖర్చు పెట్టే స్థోమత లేని వారు సాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధిని ఆశ్రయించవచ్చని చెప్పారు.

అమరావతిలో సోషల్ ఆడిట్

ప్రజాశక్తి-అమరావతి

మండల కేంద్రమైన అమరావతి లోని మండల పరిషత్ కార్యాలయలోని గురు వారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సోషల్ ఆడిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్వామా పిడి జోసఫ్ కుమార్ పాల్గొని మండల పరిధి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పనితీరు రికార్డులను, పనులలో జరుగుతున్న అవకతవకలపై విచారణ చేపట్టారు. సిబ్బంది ఉపాధి హామీ పనులలో అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని జోసఫ్ కుమార్ హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించి తోడ్పాటును అందించాలని ఆయన కోరారు. సమావేశంలో విజిలెన్స్ జిల్లా అధికారి విజయలక్ష్మి, ఎంపీడీవో ఉమాదేవి ఎంపీపీ మేకల హనుమంతరావు ఏపీవో సుభద్ర పాల్గొన్నారు.

ఈ-పంట నమోదుపై అవగాహన

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండల కేంద్రంలోని మండల పరిషత్ డెవలప్‌మెట్ అధికారి సమావేశ భవనంలో వ్యవసాయ,రెవెన్యూ శాఖల గ్రామస్థాయి సిబ్బందికి 2023 ఖరీఫ్ ఈ పంట నమోదు కు సంబంధించి అవగాహన కార్యక్రమం జరిగింది. తహశీల్దారు ఎన్. దుర్గేశ్వర రావు గ్రామంలో అన్సర్వేడు ల్యాండ్, నాన్ వెబ్ ల్యాండ్ వివరాలు కూడా ఈ పంటలో పంట నమోదు చేసే దానికి అనుగుణంగా వివరాలు పొందుపరచడం జరుగుతుందని చెప్పారు. వెబ్ ల్యాండ్ ఉన్న భూమి,అన్ని రకాల పంట సాగు విస్తీర్ణం కూడా పంట నమోదు లో వచ్చేలా గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రణాళిక బద్ధంగా పంట నమోదు గడువు తేదీలలో గా పూర్తిచేయాలని అన్నారు. అనంతరం మాచాయపాలెం పరిధిలో వేసిన చిక్కుడు పంటను నమోదు చేయడాన్ని ప్రయోగాత్మకంగా చేశారు.

మైనారిటీ మతస్తులపై దాడులు అమానుషం

ప్రజాశక్తి - వినుకొండ

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత దేశంలో మైనారిటీ మతస్తులపై దాడులు చేయడం అమానుషంగా హత్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు అన్నారు. గురువారం నాడు మణిపూర్ సంఘటనలకు నిరసనగా వినుకొండలో జరిగిన శాంతి ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మన దేశంలో రాజ్యాంగం ముందు అన్ని మతాలు సమానమేనని, కానీ ఆ రాజ్యాంగాన్ని మన దేశంలో తూట్లు పొడుస్తున్నారని అటువంటి ఈ మతోన్మాద విధానాలు అవలంబిస్తున్న బిజెపి మోడీ అమిత్ షా కూటమి దేశానికి పట్టిన చీడ అని పేర్కొంటూ రాజకీయ అధికారాన్ని మార్చడమే నేడు ప్రజల ముందు ఉన్న కర్తవ్యం అని ఆయన పిలుపునిచ్చారు.

ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరుజిల్లా, దుగ్గిరాల మండలం, మంచికలపూడి గ్రామ కాపురస్తులు లేటు కొండపనేని సీతారామయ్య గారి కుమారుడు కొండపనేని శ్రీనివాసరావు గారి వద్ద సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని నా క్లయింటు ప్రస్తుత ఏలూరు జిల్లా (పాత కృష్ణా జిల్లా) ఆగిరిపల్లి మండలం, సూరవరం గ్రామ వాస్తవ్యులు, ప్రస్తుతం హనుమాన్ జంక్షన్‌లో నివాసం వుంటున్న రాళ్ళపల్లి బాజీను గారి భార్య దుర్గాలక్ష్మి గారి వద్ద కొనుగోలు చేయుటకు బేరం ఖరారు పడి వున్నారనిని, దానికి అనుగుణంగా నా క్లయింటు వద్ద సదరు దుర్గాలక్ష్మి గారు కొంత మొత్తమును అడ్వాన్సుగా కూడా తీసుకొని ది. 06-08-2023న సదరు ఆస్తిని గురించి ఒక స్థిరాస్తి విక్రయ బయానా అగ్రిమెంటును నా క్లయింటు పేరుతో సదరు రాళ్ళపల్లి దుర్గాలక్ష్మి గారు వ్రాయించి ఇచ్చి ఉన్నారనిని, సదరు అగ్రిమెంటు షరతుల ప్రకారం నా క్లయింటు శేషించిన క్రయ ధనమును సదరు రాళ్ళపల్లి దుర్గాలక్ష్మి గారికి చెల్లించి సదరు ఆస్తికి క్రమమైన రిజిష్టర్డు క్రయ దస్తావేజును పొందవలసి వున్నదనిని, సదరు ఆస్థి ది. 14-12-1982న సదరు దుర్గాలక్ష్మి గారు తెనాలి చెంచుపేట వాస్తవ్యులు కోగంటి సంగమేశ్వరరావు గారి కుమారుడు కోగంటి శంకరరావు గారి వద్ద రిజిష్టర్డ్ క్రయ దస్తావేజు నెం. 5362/1982 ఎస్.ఆర్.ఓ తెనాలి, ద్వారా కొనుగోలు చేసి సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచున్నానని చెప్పినదనిని, సదరు ఆస్థిపై ఆమెకు తప్ప ఇతరులు ఎవరికీ ఏ విధమైన హక్కులు లేవని చెప్పినదనిని, సదరు ఆస్థిపై ఎలాంటి అన్యాక్రాంతములు కాని, తాకట్టు వగైరాలు కాని, కోర్టు జప్తులు కాని లేవని నా క్లయింటుకు చెప్పి నమ్మించి నా క్లయింటుకు అమ్ముటకు బేరము ఖరారు పడినదనిని, సదరు ఆస్థికి సంబంధించి ఆమె పొందిన పై తెలిపిన ఒరిజినల్ రిజిష్టర్డు క్రయ దస్తావేజు పోయినదనిని, దానిపై ఆమె తన భర్త ద్వారా పేపరు ప్రకటన ఇప్పించి తదుపరి సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో రిపోర్టు ఇచ్చినను ఫలితం లేదనిని, సదరు దస్తావేజు దొరకలేదని నా క్లయింట్‌కు చెప్పినదనిని, సదరు ఈ విషయములు యావత్తుపై కాని లేక సదరు ఆస్థిపై ఆమెకు వున్న హక్కులపై గాని లేక సదరు ఆస్థిపై ఎవరికైనా వారికి అనుకూలముగా ఎలాంటి అన్యాక్రాంతములు కాని, తాకట్టు వగైరాలు కాని, విక్రయ బయానా అగ్రిమెంట్లు కాని, కోర్టు జప్తులు వగైరాలు కాని ఏ ఇతర ఆక్షేపణలు వున్న యెడల ఈ పేపరు ప్రకటన దరిమిలా 15 దినములలోపు నా క్లయింట్‌కు కాని లేక వారి న్యాయవాదికి కాని వ్రాతపూర్వకంగా తెలియజేయవలెను. లేనిచో సదరు ఆస్తి నిర్వివాదపు ఆస్తిగా భావించి గడువు దాటిన పిదప నా క్లయింట్ సదరు ఆస్థిని గురించి క్రమమైన రిజిష్టర్డు క్రయ దస్తావేజును రాళ్ళపల్లి దుర్గాలక్ష్మి గారి వద్ద పొందగలడని, అలాగే సదరు గడువు దాటిన పిదప ఎవరైనా సదరు ఆస్థిని గురించి ఏమైనా పేచీలు కాని, ఆక్షేపణలు కాని పెట్టే ఎడల అవి ఏమియు నా క్లయింటు క్రయమును బద్ధపరచజాలవని తెలియజేయటమైనది.

ఆస్థి షెడ్యూలు

గుంటూరు డిస్ట్రిక్ట్, తెనాలి సబ్-డిస్ట్రిక్ట్ ఇలాకా, తెనాలి టౌన్, తెనాలి మున్సిపల్ ఏరియాలోని డి.నెం. 118/4, 312 చదరపు గజముల ఖాళీ నివేశన స్థలము దానికి హద్దులు.
తూర్పు : 21 వెడల్పుగల బజారు - అ.40-00లు
దక్షిణం : నంబూరు వెంకట సుబ్బారావు గారి ఆస్థి - అ.69.00లు
పడమర : 21 వెడల్పు కల బజారు - అ.40-00లు
ఉత్తరం : 23వ నెంబరు ప్లాటు - అ.71.3 లు.

మాదినేని రామ్‌ప్రసాద్,
అడ్వకేట్
డోర్ నెం. 21-4-25,
తేది: 7-8-2023 **రామలింగేశ్వరపేట, తెనాలి.**
తెనాలి. **సెల్: 92464 69955**

పాస్‌పోర్టు పోయినది

గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, నిడుముక్కల, గ్రామానికి చెందిన దొడ్డక వెంకటేశ్వరరావు గారి కుమారుడు దొడ్డక శ్రీనాధ్‌కు చెందిన పాస్ పోర్టు పోయినది. విజయవాడ రీజనల్ పాస్పోర్టు కార్యాలయం జారీ చేసిన **S4756605** నెంబర్ గల పాస్ పోర్టు 8-8-2023 వ తేదీన నిడుముక్కల నుండి గుంటూరు ద్విచక్రవాహనంపై వెళుతుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియపరచగలరు.

దొడ్డక శ్రీనాథ్,
S/o.వెంకటేశ్వరరావు,
నిడుముక్కల గ్రామం,
తాడికొండ మండలం,
ఫోన్ నెంబర్ 917702619217

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి, డాక్యుమెంట్ నెం. 5647/2004

గుంటూరు జిల్లా, మంగళగిరి పార్క్ రోడ్, డోర్ నెం.1-1008 రు వాస్తవ్యులు షేక్ మస్తాన్ గారి కుమారుడు షేక్ రహమతుల్లా, వయస్సు 63 సం॥లు వారి ద్వారా సంజాయిషి పోందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా యొక్క క్లయింట్ షేక్ రహమతుల్లా 2006-07 సంవత్సరము ఇందిరమ్మ స్కీమ్ క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ద్వారా లోను తీసుకొని గృహము నిర్మించుకొని ఉన్నారు. సదరు గృహము నిర్మించుకొను సమయములో రుణము మంజూరు నిమిత్తం నా క్లయింట్ భార్య అయిన షేక్ రమీజ, ఆ స్థలము తనఖా పెట్టియున్నారు. సంబంధించిన సర్వే నెం: 283ఎ1ఎ లో చ.గ.72లో ఆర్.సి.సి.డాబా ఇల్లు కలదు. ఒరిజినల్ రిజిస్టర్ దస్తావేజు నెం:5647/2004, ది.30-07-2004, S.R.O. మంగళగిరి.రిజిస్టర్ కాబడినది. A.P.STATE HOUSING CORPORATION LTD, Mangalagiri వద్ద తనఖా పెట్టియున్నారు.

ప్రస్తుతం వారు OTS పథకం నందు వారి రుణబాకయి మొత్తము పూర్తిగా చెల్లించి ఉన్నారు. కాని వారు ఇల్లు నిర్మించుకొను సమయంలో సదరు కార్యాలయమునకు సమర్పించిన పై తెలిపిన ఒరిజినల్ రిజిస్టర్ దస్తావేజు నెం.5647/2004, A.P.STATE HOUSING CORPORATION LTD సంస్థ కార్యలయము నందు డాక్యుమెంట్స్ వెతకగా కనిపించి ఉండలేదు. HOUSING CORPORATION వారు డాక్యుమెంట్స్ కనపడటం లేదు అని దృవికరణ పత్రం మంజూరు చేసినారు.

షెడ్యూలు:- గుంటూరు డివిజన్, మంగళగిరి సబ్-డి యిలాకా, మంగళగిరి మండలం, మంగళగిరి మునిసిపల్, 1వ వార్డ్ లో డి.నెం 283ఎ1ఎ, రుయ.10.79 సెంట్లు మింజుమలె డోర్ నెం 1-1008 సమీపమున గల ఖాళీ స్థలమునకు హద్దులు:
తూర్పు: షేక్ అల్లం గారి ఆస్తి హద్దు
దక్షిణం: చిట్టెం రామయ్య గారి ఇంటి హద్దు
పడమర: మున్సిపల్ బజారు హద్దు
ఉత్తరం: మర్రి జాలయ్య, కోటపాటి జానకమ్మ గార్ల నడవ నిమిత్తం వదిలిన స్థలము హద్దు

ఈ హద్దుల మధ్య గల **చ.గ.72 లు లేక చ.మీ.60.48 ర్లు ఖాళీ నివేశన స్థలమునకు** మాత్రమే. కావున సదరు డాక్యుమెంట్స్ ఎవరికైనను దొరికినచో ఈ క్రింది అడ్రెస్స నకు తెలియపరచగలరు. అట్లు కానీ పక్షములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో మేము తీసుకొను చర్యలకు మీరే బాధ్యులు.
మంగళగిరి,
తారీఖు: 09-08-2023

బుల్లా రమేష్ బాబు,B.A.,L.L.B.
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,
డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరు జిల్లా,
సెల్:9394076578

చేబ్రోలు లో ముగిసిన ఎన్నికల నామినేషన్లు

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని శలపాడు, తోట్లపాలెం, గుండవరం మూడు గ్రామాల్లో ఏర్పడ్డ వార్డు సభ్యుల ఖాళీ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ గురువారం సాయంత్రంతో ముగిసిందని ఎన్నికల ఆర్ఒ జి.శ్రీనివాసరావు తెలిపారు. శలపాడు నుండి ఒకరు, గుండవరం నుండి ముగ్గురు, తోట్లపాలెం నుండి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు చెప్పారు. 11వ తేదీన నామినేషన్ పత్రాల స్క్రూట్ ని, 12న అభ్యర్థుల నుండి అప్పీళ్ల స్వీకరణ, 13న తుది జాబితా, నామినేషన్ల ఉపసంహరణకు 14 చివరి తేదీ (మధ్యాహ్నం 3 గంటలలోపు) అని, 19వ తేదీన పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవు తుందని, అదే రోజున ఫలితాలు వెల్లడిస్తారని వివరించారు.

ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఆటలపోటీలు

ప్రజాశక్తి - చేబ్రోలు

గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేజెండ్లలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు మండల స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించినట్లు మండల విద్యా శాఖ అధికారి ప్రసాద్ తెలిపారు. పోటీలను మండల విద్యాశాఖ కాధికారి ఎవి హెచ్ ప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ పోటీల్లో సుమారు 40 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. 50 మీటర్లు, 100 మీటర్ల పరుగు పందెం, సాఫ్ట్ బాల్ త్రో, షాట్ పుట్, లాంగ్ జంప్ మొదలైన పోటీలు నిర్వహించారు. గెలు పొందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

'అన్ని వర్గాలకు సముచిత స్థానం'

ప్రజాశక్తి-మేడికొండూరు

వైసిపి ప్రభుత్వం పారదర్శంగా పని చేస్తోందని, అందరికీ సముచిత న్యాయం చేస్తుందని, అందులో భాగంగానే అన్ని వర్గాలకు పదవులు ఇవ్వడం జరిగిందని తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. మండలంలోని మేడికొండూరు, పేరేచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు గురువారం జరిగాయి. పేరేచర్ల సొసైటీ అధ్యక్షుడిగా షేక్ గాలిబ్ షరీఫ్, పొట్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా పాములపాటి జయరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఇరువురికి నియామక పత్రాలను సురేష్ కుమార్ చేతుల మీదగా అందజేశారు. సురేష్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు పదవుల్లో రిజర్వేషన్ అమలు చేయటమే కాకుండా, మహిళలకు కూడా పెద్దపీట వేశారని తెలిపారు.సీఎం వైఎస్ జగన్ తీసుకున్న నిర్ణయం వల్ల బడుగు,బలహీన వర్గాలకు, పేదలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం చక్కగా పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పిటిసి కందుల సిద్దయ్య ,ఎంపీపీ మన్నవ స్వప్న ,మండల పార్టీ అధ్యక్షుడు వంశీ, జె సి ఎస్ కన్వీనర్ అబ్బాస్ , తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ చైర్ పర్సన్ల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న కత్తెర సురేష్ కుమార్

నారాకోడూరు పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - చేబ్రోలు

నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తెనాలి డివిజన్ ఉపవిద్యాశాఖాధికారిణి ఎం.నిర్మల ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల నాడు-నేడు పనులను, జగనన్న విద్యా కానుక కిట్టులో వస్తువుల పంపిణీని పరిశీలించారు. విద్యార్థులు అందరూ విధిగా యూనిఫామ్ తో పాఠశాలకు హాజరుకావాలని సూచిం చారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, భోజన పథకం రికార్డులను పరిశీలించి, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. భోజన పంపిణీ విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు. విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు ఎం.ఏడుకొండలు, ఉపాధ్యాయులు ఐ.చలపతిరావు,ఎ .శ్రీనివాసరావు, బి. వెంకటేశ్వరరావు, మాధవి,లత, శివప్రియ పాల్గొన్నారు.

పులి చిన్నా పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - తుళ్లూరు

నారా లోకేష్ సమక్షంలో అమరావతి దళిత జెఎసి, తాడికొండ నియోజక వర్గ టిడిపి నాయకులు పులి చిన్నా జన్మదిన వేడుకలు గురువారం జరిగాయి. యువగళం పాదయాత్రలో ఉన్న లోకేష్ చిన్నాకు కేక్ తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అమరావతి ఉద్యమంలో చురుగ్గా పనిచేస్తున్నారని చిన్నా ను అభినందించారు. టిడిపి బలోపేతానికి మరింత కృషి చేయాలని కోరారు.

చిన్నా కు కేక్ తినిపిస్తున్న లోకేష్

తోపుడు బండ్లు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని ఇప్పటం గ్రామా నికి చెందిన ఇద్దరు చిరు వ్యాపార మహిళలకు గురువారం వైఎస్ఆర్సిపి గ్రామ నాయకులు మంగళగిరి శాసన సభ్యులు ఆళ్ల రామకష్ణారెడ్డి సహకారంతో అందజేశారు. లబ్ధి దారులైన చిరు వ్యాపారులు వీరంకి వాణి, రాజులపాటి శివమ్మ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి తాము అద్దె బండ్లపై వ్యాపారాలు చేసుకుంటున్నామని, ఆర్థిక సహాయం చేయాలని కోరిన వెంటనే తమకు తోపుడుబండ్లను అందజేసిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి నాయకులు మున్నంగి వివేకానంద రెడ్డి, లచ్చి వెంకటేశ్వర రావు, తులసీదాస్, బ్రహ్మారెడ్డి, విష్ణు, వాకా గోపి, రామిరెడ్డి, వీరంకి హరిప్రసాద్ పాల్గొన్నారు.

మాత్రలు పంపిణీ తీరు పరిశీలన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెనాలి పట్టణంలో నిర్వహిస్తున్న నులిపురుగుల నివారణకు మాత్రలు పంపిణీ తీరును జిల్లా మలేరియా అధికారి టిఎంకె సుబ్బరాయణం గురు వారం పరిశీలించారు. తెనాలి కొత్తపేటలోని రావి సాంబయ్య పురపాలక బాలుర ఉన్నత పాఠ శాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరి ప్రసాద్ తొలుత కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా మలేరియా అధికారి, నందులపేట వైద్యాధికారిని డాక్టర్ షేక్ బి బి జాన్ ప్రధానోపాధ్యాయురాలు మౌలాబి పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. గంగానమ్మపేట, సాలి పేట, నందులపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ని విద్యా సంస్థల్లో ఆల్బెండజోల్ మాత్రలను మింగించే కార్యక్రమాన్ని చేపట్టారు.

మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. నెం. 318/2021 ఇన్ ఓ.యస్.నెం. 214/15

బిట్వీన్ :
సింగు ప్రసాద్ ... పిటీషనర్ / వాది
మరియు
సింగు మధుబాబు అండ్ 5 అదర్స్
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
1) సింగు నారాయణ (ఆర్5), తండ్రి రాజయ్య, ఆర్/ఓ గరికపాడు గ్రామం, తాడికొండ మండలం, గుంటూరుజిల్లా.
2. గుజ్జర్లపూడి రమాదేవి, భర్త : తిరుపతిరావు, ఆర్/ఓ నేలపాడు గ్రామం, తుళ్ళూరు మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటీషన్‌లో మీరు 5వ మరియు 6వ రెస్పాండెంట్స్ అయివున్నారు. పై నెంబరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారు మీకు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా ఆదేశించి దావాను ది. 24-8-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు వాయిదాతేది అనగా ది. 24-8-2023 తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపరచ వలెను. లేనియెడల పై నెంబరు పిటీషన్‌ను కోర్టువారు మీ పరోక్షమందు తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

ఎం.వి.సుబ్బారెడ్డి,
డి.అశోక్‌కుమార్
పిటీషనర్ / వాది తరపు న్యాయవాదులు,
మంగళగిరి.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం. 44/2022 ఇన్ ఓ.యస్.నెం. 229/2018

బిట్వీన్:
Kolluru Raghavamma and others
...పిటీషనర్స్/వాదులు
ఎదిరి
Kolluru Sumithra Devi and others
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To,
R1. Kolluru Sumithra Devi, W/o Late Anjaneyulu
R2. Kolluru Vishnu Vardhan, S/o Late Anjaneyulu
R3. Kolluru Swathi, W/o Harsha Vardhan
All are R/o Door No.2-29-32,
Nandulapet, Tenali, Guntur Dist.

పై నెంబరు దావాలో **ఐ.ఎ.నెం. 44/2022** పిటీషన్ లో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.31-08-2023వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 31-08-2023

DARISI SIVA KOTESWARA RAO
పిటీషనర్స్/వాదుల తరపు అడ్వకేట్,
తెనాలి,
సెల్ నెం.944031520

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

ఓ.యస్.నెం. 8/2023

కెనరా బ్యాంకు(పూర్వం సిండికేట్ బ్యాంక్), పొన్నూరు బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్, పొన్నూరు పట్టణం, గుంటూరు జిల్లా. ...వాది
ఎదిరి
1.జ్ఞానమయి ఏజెన్సీస్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ ప్రొప్రయిటర్, దేవతి వెంకట రమేష్,
2.మాజేటి శంకరరావు,
3.పులిపాక వెంకట సత్య సాయి వర ప్రసాద్.
...ప్రతివాదులు

టు
1వ ప్రతివాది:
జ్ఞానమయి ఏజెన్సీస్, పొన్నూరు, రిప్రజెంటెడ్ బై ఇట్స్ ప్రొప్రయిటర్, దేవతి వెంకట రమేష్, తండ్రి సత్యన్నారాయణ, హిందువు, వయస్సు సుమారు 54 సం॥లు, వ్యాపారి,
సాకిన్: డోర్ నెం.16-21-16, పోటూరి వారి వీధి, కట్టా సూర్యప్రకాశరావు పార్క్ సెంటర్, పట్టాభిపురం, గుంటూరు పట్టణం, గుంటూరు జిల్లా.
షాపు అడ్రస్సు:-
డోర్ నెం.22-4-1, బైపాస్ రోడ్డు, షరాఫ్ బజార్, పొన్నూరు పట్టణం, గుంటూరు జిల్లా.

పై నెంబరుగల దావాలో వాది, ప్రతివాదుల నుండి లోను బాకీవసూలు నిమిత్తమై దావా దాఖలు చేయగా సదరు దావాలో వాది, ప్రతివాదులకుగాను శ్రీ కోర్టువారి ద్వారా నోటీసులు పంపినను 1వ ప్రతివాది గ్రామములో వుండి కూడా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు 1వ ప్రతివాదిపై శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ సర్వీసెస్/ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియచేయమని ది.21-08-2023కి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10-30 గం॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షంలో తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది:21-08-2023
పొన్నూరు,
తేది:09-08-2023

ఇట్లు
దేవరపల్లి కోటేశ్వరరావు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
అడ్వకేట్,
పొన్నూరు-522124,
సెల్:9347073492

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే

ఇప్పటంలో అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని ఇప్పటంలో జరుగుతున్న సుమారు నాలుగు కోట్ల రూపాయల అభివృద్ధి పనులను గురువారం మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలిం చారు. సీసీ డ్రైన్లు నిర్మాణం, రోడ్ల నిర్మాణం, సొసైటీ కార్యా లయం వద్ద నుండి హిందూ స్మశాన వాటిక వరకు తారు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైసిపి తాడేపల్లి మం డల యువజన విభాగం అధ్యక్షులు ఎం.వివేకానందరెడ్డి, వైసిపి నాయకులు తులసీదాస్, బ్రహ్మారెడ్డి, గోపి పాల్గొన్నారు.

భారత్ బచావో మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తెనాలి

ఈ నెల 12న తెనాలి ఎన్జీవో కల్యాణ మండపంలో నిర్వహించే భారత్ బచావో జిల్లా మహాసభ విజయవంతం చేయాలని ఆ సంస్థ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందే శ్యామ్ పిలుపు నిచ్చారు. స్వాతంత్రోధ్యమంలో పాల్గొని క్విట్ ఇండియా ఉధ్యమంలో అమరులైనవారి ఆశయ సాధనకు ఏర్పాటు చేసిన భారత్ బచావో తొలి మహాసభలు తెనాలి ఎన్జీవో కల్యాణ మండపంలో ఆ రోజు ఉదయం 9.30కు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా మహా సభల కరపత్రాన్ని ఆవిష్కరించారు.

పురోహితునిపై దాడిని ఖండించిన అర్చక సమాఖ్య

ప్రజాశక్తి-తెనాలి

పురోహితునిపై దాడి చేయటమే కాకుండా పవిత్రమైన యజ్ఞోపవీతాన్ని, రుద్రాక్షలను తెంచివేసి తీవ్రంగా అవమానించారని అర్చక సమాఖ్య రాష్ట్ర నాయకులు టి.అనంతాచార్యులు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పంచరామ క్షేత్రం సోమేశ్వరస్వామి దేవస్థానంలో పురోహితుడిపై ఆలయ కమిటీ చైర్మన్ భర్త యుగంధర్ దాడి చేయడాన్ని నిరసిస్తూ అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక రామేశ్వరస్వామి ఆలయం వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. అనంతాచార్యులు కమిటీ చైర్మన్ పదవికి యుగంధర్ భార్య రాజీనామా చేయాలని, యుగంధర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు.

'మేరీ మిట్టి మేరీ దేశ్'పై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఇసిఇ చదువుతున్న ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లు ఎంటిఎంసి పరిధిలోని ప్రాతూరు లో గురువారం మేరీ మిట్టి, మేరీ దేశ్ అనే కార్యక్రమం గురించి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ ఎం.సుమన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు కెఎల్ వర్శిటీలోని ఎన్ ఎస్-ఎస్ యూనిట్ అద్వర్యంలో మేరీ మట్టి, మేరీ దేశ్ కార్యక్రమాన్ని కెఎల్ యు దత్తత గ్రామాలలో పది రోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

అమరవీరుల త్యాగం మరువ రానిదని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. మేడికొండూరు మండలం పేరేచర్ల లో జరిగిన నాదేశం నా భూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని అమర వీరులకు నివాళులర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మొక్కలను నాటి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎం.స్వప్న,జడ్పీటిసి కె.సిద్దయ్య పాల్గొన్నారు.

29న ఏఎన్‌యు స్నాతకోత్సవం

పాలగుమ్మి సాయినాథ్‌కు గౌరవ డాక్టరేట్

విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ పి.రాజశేఖర్

ప్రజాశక్తి - ఏఎన్‌యు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ 39వ, 40వ వార్షిక స్నాతకోత్సవాన్ని నిర్వహించడానికి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అనుమతిని ఇచ్చారని విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య పి రాజశేఖర్ తెలియజేశారు. ఆగస్టు 29వ తేదీన నిర్వహించబోయే ఈ వార్షిక స్నాతకోత్సవంలో 'నాక్' డైరెక్టర్ ఆచార్య గణేశన్ కన్నాభిరామ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్నాతకోపన్యాసం ఇస్తారని తెలిపారు. ఈ సందర్భంగా రామన్ మెగాసెసె అవార్డు గ్రహీత, ప్రముఖ జర్నలిస్టు పాలగుమ్మి సాయినాథ్‌కి విశ్వవిద్యాలయ గౌరవ డాక్టరేట్ ఇవ్వడానికి నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ స్నాతకోత్సవ నిర్వహణ కోసం ఏర్పాటు చేయబడిన వివిధ కమిటీల సభ్యులను ఉద్దేశించి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్, విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద మూర్తి పలు సూచనలు చేశారు.

శిక్షణా తరగతుల్లో పాల్గొన్న అధ్యాపక బృందంతో ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, అతిథులు

ఆర్‌విఆర్ అండ్ జెసిలో డేటా సైన్స్ అనలిటిక్స్‌పై శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు :సాంకేతిక విద్యా వ్యవస్థలో వస్తున్న ఆధునిక మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు శిక్షణ పొందటం అవసరమని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. వరంగల్ ఎన్ఐటి, ఐసిటి అకాడమీ, ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి సిఎస్‌బిఎస్ అండ్ సిఎస్‌ఈ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో డేటా సైన్స్ అండ్ అనలిటిక్స్‌పై అధ్యాపకులకు వారం రోజుల శిక్షణ గురువారం ప్రారంభమైంది. మెషిన్ లెర్నింగ్, సియన్‌యన్ మోడల్స్, హైపెరిమెంటర్స్ ట్యూనింగ్, మ్యాప్ రెడ్యూస్ కంప్యూటింగ్, మొంగో డిబి, డేటా విజువలైజేషన్, తదితర అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహిస్తారని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఈ శిక్షణా తరగతుల ద్వారా విద్యార్థులకు ఉద్యోగాలు, విదేశాలలో ప్రసిద్ధి చెందిన యూనివర్సిటీలలో ఉన్నత విద్యకు చేరువ చేయటానికి ఈ శిక్షణ ఎంతో దోహదం చేస్తుందని కళాశాల ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. ఈ శిక్షణలో గుంటూరు, కృష్ణ, ప్రకాశం జిల్లాల్లోని వివిధ ఇంజినీరింగ్ కాలేజిల నుండి కంప్యూటర్ సైన్స్ విభాగాలకు చెందిన 43 మంది అధ్యాపక బృందం పాల్గొన్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తెలిపారు. మొదటి రోజు శిక్షణలో వరంగల్ ఎన్ఐటి ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేషన్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఆర్‌విబి.సుబ్రహ్మణ్యం ఆన్‌లైన్ ద్వారా, డాక్టర్ మెట్టు శ్రీనివాస్ ఆఫ్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. కార్యక్రమం కోఆర్డినేటర్స్ ప్రొఫెసర్ పి.రాధాకృష్ణ, ఎంవిపి చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ విద్యార్థికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఎంటెక్ ఫుడ్ టెక్నాలజీ విభాగానికి చెందిన షేక్.సాధిక్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్-2023 అవార్డు, గోల్డ్‌మెడల్‌తో పాటు ప్రశంసాపత్రాన్ని సాధించాడని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'యంగ్ జనరేషన్ వెల్ఫేర్ సొసైటీ' పేరుతో విజ్ఞాన్ యూనివర్సిటీకి చెందిన షేక్ సాధిక్, మరికొందరు విద్యార్థులు గుంటూరు, తెనాలి ప్రాంతాల్లో 800కు పైగా సామాజిక, సేవా కార్యక్రమాల ద్వారా 35,000 ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సౌకర్యాలను కల్పించడం వల్ల ఈ అవార్డు లభించిందన్నారు. అంతేకాకుండా ఈ విద్యార్థికి 'ట్రాన్స్‌ఫార్మింగ్ లైవ్స్ - స్పాట్ లైటింగ్ ద వర్క్ ఆఫ్ యాన్ ఎమినెంట్ సోషల్ యాక్టివిస్ట్'గా గుర్తించి, లండన్‌లోని హార్వర్డ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్, మెడల్ కూడా ఇటీవలే అందించిందని తెలియజేశారు. విద్య, వైద్యం, వద్ధులు, అనాథలు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి కోసం శ్రమించడం వలన ప్రతిష్టాత్మక ఇన్ఫ్లూయన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో కూడా స్థానం పొందాడన్నారు. ఈ సందర్భంగా షేక్ సాధిక్‌ను విజ్ఞాన్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా అభినందించారు.

సాధిక్‌ను అభినందిస్తున్న డాక్టర్ లావు రత్తయ్య

ఫెన్సింగ్ పోటీల్లో సిమ్స్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

సిమ్స్ కాలేజి విద్యార్థి ఎన్.చరణ్ 9వ జిల్లా స్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్-2023 అండర్-19 విభాగంలో జరిగిన ఫెన్సింగ్ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించాడని కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులు భీమవరంలో జరిగే స్టేట్ లెవల్‌లో ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన చరణ్‌ను ప్రిన్సిపాల్ అభినందించారు.

చరణ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

నేడు వర్సిటీలో ఎస్‌పి బాలు కాంస్య విగ్రహావిష్కరణ

వర్సిటీలో సంగీత, లలితకళలకు నీరాజనం

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విసి పి రాజశేఖర్

స్కూల్ ఆఫ్ పర్ఫార్మింగ్, ఫైన్ ఆర్ట్స్ ప్రారంభం

ప్రజాశక్తి - ఏఎన్‌యు

తెలుగు పాటకు తెలుగు మాటకు ప్రపంచ స్థాయిలో కీర్తి పతాకాన్ని ఎగురవేసిన పద్మ విభూషణ్ ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం తెలుగు వారి హృదయాలలో ఎప్పటికీ చెరుగని ఒక మధుర గానం. అలాంటి గాన గంధర్వునికి నాగార్జున విశ్వవిద్యాలయం అరుదైన గౌరవాన్ని ఇస్తోంది. ఆగస్టు 11న విశ్వవిద్యాలయంలో డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహావిష్కరణ చేపట్టనున్నది. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన సమావేశంలో విసి ఆచార్య పి రాజశేఖర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలను వెనువెంటనే అందించారన్నారు. తెలుగు పాటకు విశ్వవిద్యాలయం నీరాజనం పలుకుతోందని ప్రపంచ వ్యాప్తంగా పద్మ విభూషణ్ డాక్టర్ ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం కీర్తి ప్రతిష్ఠలు చిరస్మరణీయం అని తెలిపారు. అందుకే ఆయన స్ఫూర్తితో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయము లో గాన గంధర్వ పద్మ విభూషణ్ డాక్టర్ ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ పర్ఫార్మింగ్, ఫైన్ ఆర్ట్స్‌ను ప్రారంభిస్తున్నామని మరెంతో మందిని సంగీత, నత్య, చలనచిత్ర రంగాలలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళికలను రూపొంది స్తున్నట్లు తెలిపారు. ఈ నూతన కోర్సులకు ఆచార్య జి. అనిత సమన్వయకర్తగా వ్యవహరిస్తారని తెలిపారు. విశ్వ విద్యాలయ సిబ్బంది, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బాలు అభిమానులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపు నిచ్చారు. సమావేశంలో విశ్వ విద్యాలయ రెక్టార్ ఆచార్య పి. వర ప్రసాద మూర్తి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ ఆచార్యులు పాల్గొన్నారు.

జిల్లాలో కట్టుదిట్టంగా ఓటర్ల సర్వే

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న కలెక్టర్

జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్-2024లో భాగంగా ఇంటింటికి ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమం నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ముఖేష్ కుమార్‌మీనా ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమం, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జేసీ జి.రాజకుమారి, నగర కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ, డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 48శాతం ఇంటింటికి ఓటరు కార్డుల వెరిఫికేషన్ పూర్తి అయ్యిందన్నారు. వీటికి సంబంధించి నూతన ఓట్లకు సంబంధించి ఫారం-6లు 6,632, డూప్లికేట్, డెత్, పర్మినెంట్ షిఫ్టెడ్ ఓటర్లకు సంబందించి ఫారం 7లు 4,040, మార్పులు చేర్పులకు సంబంధించి ఫారం 8 లు 18,223 సేకరించటం జరిగిందన్నారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయానికి ఇంటింటికీ ఓటర్ల జాబితా వెరిఫికేషన్ పూర్తి అయ్యేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో నిరంతరం సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలో బిఎల్ఒలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో మాట్లాడుతూ బీఎల్వోలు ఇంటింటికి ఓటరు కార్డులను బీఎల్వోలు వెరిఫికేషన్ చేస్తున్న విధానంపై నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలోను స్వయంగా పరిశీలించాలన్నారు.సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లలితా, యం.వెంకట శివరామిరెడ్డి, ఆర్‌డిఓ ప్రభాకర రెడ్డి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, నగర అదనపు కమిషనర్ పెద్ది రోజా తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి దూరంగా ఉండండి

జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు మెరుగ్గా ఉన్నప్పుడు అవినీతికి దూరంగా ఉండాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. నాల్గొ తరగతి ఉద్యోగుల ఆధ్వర్యంలో గురువారం సూపరింటెండెంట్ గా డాక్టర్ కిరణ్ కుమార్ 40 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి కోసం ఉద్యోగులందరు సమిష్టి కృషి చేసి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగ ధర్మాన్ని పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆసుపత్రికి మరింత పేరు రావాలంటే డాక్టర్లే కాదు నర్సింగ్ సిబ్బంది, నాల్గొతరగతి ఉద్యోగులు కూడా పని చేయాలి. పని వత్తిళ్ళు పెరిగాయని అనుకోవద్దు. ఇష్టపడి పని చేస్తే కష్టంగా ఉండదన్నారు. ఈ నెలరోజుల్లో వృత్తి ధర్మాన్ని పాటించనన్న సంతప్తి మిగిలిందని ఆయన చెప్పారు. ఆసుపత్రిలో అనేక చోట్ల లోపాలు కనిపిస్తున్నాయని వాటిని సరిదిద్దడానికి ప్రయత్నాలు చేస్తున్నానని ఆయన అన్నారు. కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్ యం ఒ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరిండెంట్ ఆశా సజని, ఏ ఆర్ యం ఒ డాక్టర్ ఆర్ వి యస్విత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రాణి, కొలకలూరి ఎలీషా, విశ్వనాథం, రాంబాబు, మనోజ్, రమేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

గుంటూరులో స్టాపర్స్ షాప్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

భారత దేశ ప్రధాన ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ ఓమ్ని ఛానల్ డెస్టినేషన్ అయిన షాపర్స్ స్టాప్ ఏపీలో మొదటి షోరూంను గుంటూరులోని ఫీనిక్స్ పద్మావతి మాల్‌లో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ కస్టమర్ కేర్ అసోసియేట్ ఎండి, సిఈఒ వేణునాయర్ మాట్లాడుతూ గుంటూరు లాంటి ప్రముఖ నగరంలోకి తమ సంస్థను ప్రారంభించటం సంతోషకంగా ఉందన్నారు. ప్రఖ్యాత బ్రాండ్‌లు, ఎంపిక చేసిన ప్రత్యేకమైన సేకరణల కలగలుపులతో ఈ ప్రాంతంలోని కష్టమర్లకు విభిన్న అభిరుచులు, ప్రాధ్యాన్యతలను అందించటానికి మేము అంకిత భావంతో ఉన్నామని చెప్పారు. టైర్ 2, టైర్ 3 నగరాలపై దృష్టి సారించి గుంటూరులో షోరూం ప్రారంభించామన్నారు. కష్టమర్ల వారి అవసరాలకు సరిపోయే విధంగా దుస్తులను అందించటం ద్వారా మంచి షాపింగ్ అనుభూతి పొందుతారన్నారు. షాపర్స్‌స్టాప్ యొక్క ఫస్ట్ సిటిజన్ క్లబ్ మెంబర్‌షిప్ సభ్యులకు ప్రత్యేక డిస్కౌంట్‌లు, స్టైలింగ్ చిట్కాలు, ప్రత్యేక కార్యక్రమాలకు యాక్సెస్‌తో సహా అన్ని రకాల ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. క్లబ్ సభ్యులు ప్రతి కొనుగోలుపై రివార్డు పాయింట్లు ఉంటా యన్నారు. తమ షోరూంలో నాణ్యమైన డెకర్, ఫర్నిషింగ్ ఉత్పత్తులతో హోమ్‌స్టాప్ కార్నర్ కూడా ఉంటుందన్నారు. జాక్ ఎన్ జోన్స్, లెవీస్, ఓన్లీ, వెరోమెడా, నీరస్, డబ్ల్యూ, రేర్ రాబిట్, టైటాన్, ఫాసిల్, అర్మానీ ఎక్స్ఛేంజ్, కాప్రెస్ తదితర ప్రముఖ బ్లాండ్‌ల దుస్తులు అందుబాటులో ఉంటాయన్నారు.